

16లో

## స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా సేవలు...

అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 16, ఆగస్టు 2026 16 పేజీలు




## ప్రపంచంలోనే తెలంగాణ

# అగ్రగామి ..

**2047 నాటికి తెలంగాణను అగ్రగామిగా నిలపడమే లక్ష్యం**

**రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్**

**ఆగస్టు 15 నుంచి అర్హులైన కొత్త లబ్ధిదారులకు చేయూత పింఛన్ల ప్రక్రియ ప్రారంభం**

**జగిత్యాల జిల్లాలో 48,868 నూతన రేషన్ కార్డులు**

**87,837 మంది కుటుంబ సభ్యుల పేర్ల నమోదు**

**రైతు భరోసా 2,30,014 మంది రైతులకు రూ.166.16 కోట్లు**

**మూడు నియోజకవర్గాల్లో రూ.200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు..**

2 లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో తెలంగాణను దేశంలో, ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పేర్కొన్నారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



## జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రజా

# ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

**సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా**

**ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం**

**రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత**

**విద్యారంగంలో పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం**

**మహిళా సాధికారతకు పెద్దపీట**

**ఉపాధి హామీ, జల సంరక్షణ, వైద్య రంగానికి ప్రాధాన్యత**

**పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నాలు సాకారం**

2 లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం, జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతం ..వందే మాతరం ఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా

# ముందుకు

**జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: ప్రజలందరికీ స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కమిషనరేట్ లో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, విద్యార్థులకు, జర్నలిస్టులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాల ను పణంగా పెట్టిన త్యాగధనులను, రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ అందరికీ జోహార్లు అర్పించారు. ప్రజలందరికీ స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 8 కోట్ల 3 లక్షల ప్రయాణాలు జరగగా, 366 కోట్ల 31 లక్షల రూపాయల లబ్ధి చేకూరింది.

2లో







## అభివృద్ధి, సంక్షేమం

# రెండు కళ్లుగా ముందుకు...

**జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** ప్రజలందరికీ స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కమిషనరేట్ లో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, విద్యార్థులకు, జర్నలిస్టులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టిన త్యాగధనులను, రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ అందరికీ జోహార్లు అర్పించారు. ప్రజలందరికీ స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 8 కోట్ల 3 లక్షల ప్రయాణాలు జరగగా, 366 కోట్ల 31 లక్షల రూపాయల లబ్ది చేకూరింది. పౌరసరఫరాల శాఖ ద్వారా ఒక లక్షా 58 వేల మంది లబ్దిదారులకు 9 లక్షల 23 వేల 755 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయగా, ప్రభుత్వం 29 కోట్ల 78 లక్షల సబ్సిడీని చెల్లించింది. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వినియోగదారులకు జీరో బిల్లుల కింద 182 కోట్ల 30 లక్షలు చెల్లించాం. వానాకాలం పంట కోసం 1,92,628 మంది రైతులకు ఖరైతుభరోసాఖి కింద 206 కోట్ల 82 లక్షలు జమ చేయడంతో పాటు, సన్నరకం ధాన్యం విక్రయించిన 28,659 మంది రైతులకు 71 కోట్ల 17 లక్షల బోనస్ అందించాం. మొదటి విడతలో 10,506 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 8,557 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. గృహ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం 222 కోట్లు జమ చేసింది. రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి 1,500 ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఇంటి పైకప్పు మార్చుకునేందుకు 500 మందికి రెండు లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నాం. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా 8,584 ఇండ్లకు మరుగుదొడ్లు మంజూరయ్యాయి. ఒక లక్ష 32 వేల 229 మందికి ప్రతి నెలా 30 కోట్ల 60 లక్షల పింఛన్లు అందిస్తుండగా, అర్హులైన మరికొందరికి కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. జిల్లాలో 47,138 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 3,22,198 కుటుంబాలకు ప్రతి నెలా 6,063 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేయడంతో పాటు స్మార్ట్ కార్డుల ప్రక్రియను ప్రారంభించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 14,932 మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించి 42 కోట్ల 75 లక్షలు నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించాం. ఖఇందిరా మహిళా శక్తిఖి కింద 93 యూనిట్లకు 2.65 కోట్లు మంజూరు చేశాం. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాలకు వందల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంతో పాటు కరీంనగర్ అర్బన్, గంగాధరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. భూభారతి చట్టం కింద సమగ్ర భూసర్వే చేపట్టి రైతులకు భూధార్ నెంబర్లు కేటాయిస్తున్నాం. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా 19,135 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాం. విబిజి రామ్ జీ పథకంలో భాగంగా 51,517 కుటుంబాలకు 17 లక్షల పనిదినాలు కల్పించి 41.20 కోట్ల వేతనాలు అందజేశాం. చొప్పదండి, మానకొండూరు నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలు ప్రారంభించాం. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనంతో పాటు సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మికులకు విముక్తి కల్పించాం. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్లమెంటు సభ్యులకు, శాసనసభ్యులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పోలీసు సిబ్బందికి, జర్నలిస్టులకు, జిల్లా ప్రజలందరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు....



## ప్రపంచంలోనే తెలంగాణ అగ్రగామి ..

**2047 నాటికి తెలంగాణను అగ్రగామిగా నిలపడమే లక్ష్యం**

**రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్**

**ఆగస్టు 15 నుంచి అర్హులైన కొత్త లబ్దిదారులకు చేయూత పింఛన్ల ప్రక్రియ ప్రారంభం**

**జగిత్యాల జిల్లాలో 48,868 నూతన రేషన్ కార్డులు**

**87,837 మంది కుటుంబ సభ్యుల పేర్ల నమోదు**

**రైతు భరోసా కింద 2,30,014 మంది రైతులకు రూ.166.16 కోట్లు**

**మూడు నియోజకవర్గాల్లో రూ.200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు..**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో "తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో తెలంగాణను దేశంలో, ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పేర్కొన్నారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం .. జాతీయ గీతం వందేమాతరం ఆలాపనతో ప్రారంభమైంది... అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, విద్యార్థులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూసంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసాజిల్లాలో అర్హులైన లబ్దిదారులకు 3,53,166 నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతోందని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో 48,868 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి 87,837 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేశామని చెప్పారు. వృద్ధులు, వితంతువులు తదితర 11 కేటగిరీలకు చెందిన 2,18,002 మంది లబ్దిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన కొత్త లబ్దిదారులకు ఆగస్టు 15 నుంచి కొత్త చేయూత పింఛన్ల ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభిస్తోందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 14,10,844 గ్యాస్ సిలిండర్లను రూ.500కే సరఫరా చేసి, రూ.44.79 కోట్ల సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం భరించిందని తెలిపారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2,44,408 సర్వీసులకు రూ.208.26 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు.

**మహిళా సాధికారతకు పెద్దపీట**

జిల్లాలో ఇప్పటి వరకు రూ.213.98 కోట్ల వడ్డీ లేని రుణాలు, 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.21.25 కోట్ల వడ్డీ మాఫీ నిధులు అందించామని చెప్పారు. స్త్రీనిధి సంస్థ ద్వారా మహిళలకు రూ.18.20 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. రూ.5 కోట్ల నిధులతో జిల్లా సమాఖ్య భవనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని పెద్దఎత్తున వినియోగించుకుంటున్నారని, ఇప్పటి వరకు జిల్లాలో రూ.305.30 కోట్ల ప్రయోజనం కల్పించామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల సాకారంప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేసేందుకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద దరఖాస్తు చేసుకున్న 10,860 మందికి ఇళ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 9,010 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాగా, 2,112 ఇళ్లు పూర్తయ్యాయి. ఇందుకోసం రూ.230.94 కోట్లు చెల్లించామని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యరైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. యాసంగి 2025-26లో 55,141 మంది రైతుల నుంచి 3,97,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.745.13 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు. రైతు భరోసా కింద 2,30,014 మంది రైతులకు రూ.166.16 కోట్లు అందించామని, రైతు బీమా ద్వారా ఇప్పటి వరకు మరణించిన 5,424 మంది రైతు కుటుంబాలకు రూ.271.02 కోట్ల ఆర్థిక చేయూత అందించామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను తట్టుకునేలా తక్కువ నీటితో ఎక్కువ పంటలు సాగు చేసే విధంగా సూక్ష్మ నీటిపారుదల పథకం ద్వారా 288 ఎకరాల్లో 115 మంది రైతులకు రూ.79 లక్షలు విలువైన పరికరాలకు అనుమతి ఇచ్చామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 545 ఎకరాల్లో కూరగాయలు, 302 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టగా, ఇందుకు రూ.1.74 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. మల్చింగ్ పద్ధతిలో 102 మంది రైతులు 150 ఎకరాల్లో కూరగాయల సాగు చేపట్టగా రూ.13 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్య2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని రాష్ట్రంలో త్వరలో ప్రారంభిస్తున్నా మని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కోసం జెడ్ పి హెచ్ ఎస్ చిల్వకోడూర్, గొల్లపల్లి మండలం; శ్రీభీీ అంతర్గాం, జగిత్యాల గ్రామీణ మండలం; జెడ్ పి హెచ్ ఎస్ సాతారం, మల్లాపూర్ మండలం ఎంపికయ్యాయని తెలిపారు.

## జిల్లాల సమగ్ర

# అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

**సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా**

**ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం**

**రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత**

**విద్యారంగంలో పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం**

**మహిళా సాధికారతకు పెద్దపీట**

**ఉపాధి హామీ, జల సంరక్షణకు ప్రాధాన్యత**


**వైద్య రంగంలో ఆధునిక మౌలిక వసతులు**

**మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట**

**పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నాలు సాకారం**

**పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం, జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతం ..వందేమాతరం ఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం సుమారు 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 1 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.50 లక్షల మంది అర్హులకు కొత్తగా సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. మరో 4 లక్షల మంది అదనపు లబ్దిదారులకు గృహజ్యోతి కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మరో 5 లక్షల కుటుంబాలకు మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించేలా పథకాలను విస్తరిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కొత్తగా 30,909 రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మందికి ప్రయోజనం కల్పించామని ప్రభుత్వ విప్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు నేటి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. చేయూత పింఛన్ల కింద జిల్లాలో 90,540 మందికి రూ.40.70 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14.03 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్దిదారులకు రూ.500కే అందించామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.245.27 కోట్లను ఆదా చేసుకున్నారని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మాణాల పురోగతి ఆధారంగా జిల్లాలో ఇప్పటివరకు 5,982 మంది లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు. రెండో విడతలో పెద్దపల్లి జిల్లాకు మరో 5,250 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న 186 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని చెప్పారు. రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. రైతు భరోసా కింద 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడతలో 65,757 రైతు కుటుంబాలకు రూ.13.15 కోట్లు జమ చేశామని తెలిపారు. వ్యవసాయ రంగానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ ఏటా రూ.101 కోట్ల సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు.



# తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల నుంచి ప్రజాసేవ వరకు..

### ఇన్స్పెక్టర్ అనుముల నిరంజన్ రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్



**కరీంనగర్ క్రైమ్ , ప్రభాతవార్త :** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనుముల నిరంజన్ రెడ్డికి విశిష్టమైన పోలీస్ సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం ప్రకటించిన ఇండియన్ పోలీస్ మెడల్ ను ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. అనుముల నిరంజన్ రెడ్డి 1989 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, కరీంనగర్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పూర్తి చేశారు. 1990 జనవరిలో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా తొలి పోస్టింగ్ పొందారు. అప్పటి నుంచి తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ పలు ఎదురుకాల్పుల్లో విధులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన అప్పటి కరీంనగర్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రత్నారెడ్డి, తక్కువ సర్వీస్ కాలంలోనే ఆయనకు పదోన్నతి కల్పించారు. 1992లో స్వగ్రామమైన వరంగల్ జిల్లాకు వెళ్తున్న సమయంలో సుమారు 20 మంది మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో అనుముల నిరంజన్ రెడ్డికి గాయాలయ్యాయి. ఆయనతో పాటు పనిచేసిన కానిస్టేబుల్ శంకర్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. అయినప్పటికీ మావోయిస్టులను ఎదుర్కొంటూ ఎదురు కాల్పులు జరిపి ప్రాణాలతో బయటపడ్డారు. అనంతరం కూడా తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో భయపడకుండా విధులు నిర్వహించారు. ఆయన ధైర్యసాహసాలు, విశిష్ట సేవలను గుర్తిస్తూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సేవా పతకం, అనంతరం ముఖ్యమంత్రి ఉత్తమ సేవా పతకంతో సత్కరించింది. అలాగే సిరిసిల్లలో విధులు నిర్వహించిన సమయంలో 1994 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తీవ్రవాద ప్రభావం అధికంగా ఉన్న వీర్న పల్లి గ్రామంలో సీఆర్పీఎఫ్‌తో ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంపునకు గైడ్‌గా విధులు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేశారు. ఆ సమయంలో పలు బాంబులు, ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో కూడా కీలకంగా పనిచేశారు. విధి నిర్వహణలో ఎన్కౌంటర్ కేసులో భాగంగా ఎదుర్కొన్న ఒక కేసులో సుదీర్ఘకాలం న్యాయపరమైన ప్రక్రియను ఎదుర్కొన్నప్పటికీ, అనంతరం నిర్దోషిగా బయటపడ్డారు. ఈ కారణంగా పదోన్నతుల్లో జాప్యం జరిగినా, సర్వీస్ రూల్స్ ప్రకారం ఎస్ఐగా పదోన్నతి పొంది వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. అనంతరం 2013లో గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తూ పోలీస్ విధులతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 2013 నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహిస్తూ మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులను ఒకచోట చేర్చి బాలల దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. అదేవిధంగా మారుమూల గ్రామాల పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో భారీ వైద్య శిబిరాలను నిర్వహించారు. సుమారు 10 వేల మంది ప్రజలకు 50 నుంచి 70 మంది వైద్యుల సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించారు. పోలీస్ శాఖలో కొత్తగా నియమితులయ్యే కానిస్టేబుల్ అభ్యర్థులకు ముందస్తు శిక్షణ, గ్రౌండ్‌లో ప్రతిరోజూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, వారిని శారీరకంగా, మానసికంగా సిద్ధం చేయడంలో కూడా కీలక పాత్ర పోషించారు. ఎస్ఐగా వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించి, 2023లో సీఐగా పదోన్నతి పొందారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాల్లో కొంతకాలం పనిచేసిన అనంతరం మెట్పల్లిలో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. అక్కడ డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు కౌన్సెలింగ్, మోటివేషన్ కార్యక్రమాలు నిర్వహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించారు. గంజాయి అక్రమ రవాణాపై చర్యలు తీసుకుని పలు కేసుల్లో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ క్రైమ్ అవగాహన, సీసీటీఎన్ఎస్ తదితర పోలీస్ శాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఆయన విశిష్టమైన, సుదీర్ఘమైన పోలీస్ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం సిఫారసు మేరకు భారత ప్రభుత్వం 2025 సంవత్సరానికి ఇండియన్ పోలీస్ మెడల్ ను ప్రకటించింది. ఆ అవార్డును ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనుముల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, తనకు ఇండియన్ పోలీస్ మెడల్ రావడంలో ప్రజలు అందించిన సహకారం, ఉన్నతాధికారులు తన సేవలను గుర్తించి చేసిన సిఫారసులు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు, తనతో కలిసి పనిచేసిన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన పోలీస్ సేవా ప్రస్థానంలో తనతో కలిసి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క సిబ్బంది సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. ఇప్పటివరకు 82 క్యాష్ రివార్డులు 64 జిఎస్సీలు, 24 ప్రశంస పత్రములు తీసుకొనబడినది అని తెలిపారు

# దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో శనివారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. వారి ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత. స్వాతంత్ర్య స్ఫూర్తితో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అందరం ఐక్యంగా పనిచేయాలి" అని అన్నారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారతలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి పౌరుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలి" అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్



అధ్యక్షుడు బండారి రమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, పొన్నాల సంపత్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, రమేశ్, చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, కనకం అశోక్, మేడి అంజయ్య, మాచర్ల అంజయ్య, లక్ష్మణ్, అయితం మహేశ్, ఎల్ఎండీ కాలనీ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం షమీమ్ నాజ్, ఉపాధ్యాయు పి.శ్రీనివాస్, ముంతాజ్ ఫాతిమా, ఆర్.భాస్కర్ రెడ్డి, ఎల్.బన్సీలాల్, అరుణాదేవి, సునితాదేవి, జహీదా బేగం, విజయా దేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

# సేవకు గుర్తింపు..

## ఉత్తమ అధికారిగా ఎంపీఓ సలీంకు అవార్డు

**సారంగాపూర్ ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించిన సారంగాపూర్ మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) మహమ్మద్ సలీంకు ఉత్తమ అధికారిగా అవార్డు లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఈ అవార్డును ప్రదానం చేశారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ చేతుల మీదుగా మహమ్మద్ సలీం అవార్డును అందుకున్నారు. సలీం గతంలో కొంతకాలం సారంగాపూర్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు కూడా



నిర్వర్తించారు. ఈ సమయంలో మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రత్యేక ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది.

# నేరాలు-దారుణాలు

## నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం ఓడేడు గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరపల్లి గ్రామ శివారులో నలుగురు పేకాట రాయుళ్లను ఎస్ ఐ ఎన్.రవికుమార్ అరెస్ట్ చేశారు. డబ్బులు పందెంగా పేకాట ఆడుతున్నారనే సమాచారం వేరకు పేకాట స్థావరంపై దాడులు చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న కందుల రాజు, సముద్రాల మల్లయ్య, దేవనూరి సదయయ్య, తోట ప్రదీప్‌లను పట్టుకున్నారు. వారి నుంచి 3 స్మార్ట్ ఫోన్లు, 1 కీప్యాడ్ ఫోన్, రూ.3030 నగదు, 52 ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

### 30 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:** అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వట్టిమల్ల గ్రామంలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న రుద్రంగికి చెందిన సుల్తాన్ సురేష్, కోరుట్ల గ్రామానికి కొత్త శ్రీనివాస్ లు అశోక్ లేలాండ్ ట్రాలీ లో 30 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పిడిఎస్ బియ్యాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలించిన, రవాణా చేసిన చట్టవిరుద్ధమన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, విక్రయించడం లేదా తరలించడం వంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. వారి రూరల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేడీసీసీబిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేడీసీసీ బ్యాంక్ లో సీఈఓ ఎన్.సత్యనారాయణ రావ్ త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సహకారంతో గత 20 సంవత్సరాలుగా వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందిస్తూ, జాతీయస్థాయిలో అవార్డులు సాధించామని అన్నారు. కేడీసీసీ బ్యాంక్ ను దేశంలో రోల్ మోడల్ బ్యాంక్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం శ్రీధర్, డీజీఎం బ్రహ్మానందం, ఏజీఎంలు రాజశేఖర్, మీర్జా ఇంతియాజ్ అలీ బేగ్, మహేష్, నాగరాజు, నరసింహారెడ్డి, పిఎసిఎస్ డెవలప్మెంట్ సెంటర్ ఆర్.పి సత్యనారాయణ, మేనేజర్ లు సునీల్, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ జూనియర్ లెక్చరర్‌గా జీ రచన

### జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బెస్ట్ జూనియర్ లెక్చరర్‌గా జి. రచన ఎంపికై పత్రాన్ని అందుకున్నారు. సంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ బెస్ట్ జూనియర్ లెక్చరర్ ప్రశంస పత్రాన్ని జీ రచన కు అందజేశారు



# గల్లీ గల్లీలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- కోరుట్ల డివిజన్ పరిధిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- పండగల జరుపుకున్న పాఠశాలల విద్యార్థులు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడిచిన సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. కోరుట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని కోరుట్ల, కోరుట్ల మండలం, కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లోని గల్లీ గల్లీలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, కమిషనర్ రాఘవేంద్ర, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో లో కృష్ణ చైతన్య, ఎంపీడీవో లో రామకృష్ణ, సీఐ కార్యాలయంలో సీఐ కార్యాలయంలో లక్ష్మీ నారాయణ, ఎస్సై కార్యాలయంలో శ్యామ్ రాజ్, ఎమ్మార్సీ భవన్లో ఎంఈఓ నరేశం లతోపాటు పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, యువజన, కుల సంఘాలు, ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, జనసేన, టీడీపీ, ఎంఐఎం లతో పాటూ పార్టీలు ఆయా కార్యాలయాల వద్ద



జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. పలు పాఠశాలల విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో పురవీధుల గుండా ఊరేగింపుగా చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు కుల యువజన సంఘాల నాయకులు పలు పాఠశాలల, కళాశాలల, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల మండలంలో..**

మండలంలోని ఆయా గ్రామాల్లో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గ్రామ



పంచాయతీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలతో పాటు పలు ప్రభుత్వ ప్రైవేటు కుల యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మేడిపల్లి/భీమారంలో**

ఉమ్మడి మేడిపల్లి మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునీందర్, భీమారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వసంత జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే మేడిపల్లిలో ఎంపీడీవో అంజుమ,



భీమారం లో ఎంపీడీవో నీరజ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం.శ్రీధర్ రెడ్డి, ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు ఎదులాపురం దయాకర్ మేడిపల్లి లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజాన్ని చైతన్యపరిచే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. పాత్రికేయులు ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## ప్రమాదానికి గురైన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన ఎర్ర అనీల్, వనతడుపుల గంగాధర్ లు ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారు. కాగా వారిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ శనివారం పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, సంకే పవన్, పుప్పాల మోహన్ రెడ్డి, మధు రాజ నరసయ్య నరేష్, అంబేద్కర్ సునీత,పుష్ప రాహుల్,రచన,రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎందరో మహానీయుల త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛావాయువులు

**వేములవాడ, ప్రభాతవార్త:**



ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య అన్నారు. వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జర్నలిస్టులంతా కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ భక్తిని చాటుతూ జై జవాన్, జై కిసాన్, వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలు చేశారు. అనంతరం మహాత్మ గాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్, భగత్‌సింగ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాత్రికేయులు తమవంతు బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్ రావు, నేరెళ్ల కమలాకర్, ఉపాధ్యక్షులు సిహెచ్.దేవరాజు, వొరగంటి విష్ణు, కోశాధికారి పంపరి నాగరాజు, సీనియర్ పాత్రికేయులు జిల్లా రమేష్, కంటాల విజయ్, సెక్రటరీ ఫహాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జింక శ్రీధర్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, సంటి రాజేందర్, కొడెం గంగాధర్, షబ్బీర్, పందుగ స్వామి, ఆసిమ్, లక్ష్మణ్, వేణు, బండి హరీష్, ఇమ్రాన్, సోహెల్ అజరొద్దీన్, శివ, బుస్స కిరణ్ తదితరులున్నారు.

## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న చందుర్తి ఎంపీడీవో

**చందుర్తి ఆగస్టు 15 ప్రభాతవార్త**



80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చందుర్తి ఎంపీడీవో రాధ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకుంది. ఎంపీడీవో రాధ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు చందుర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు కృషి చేయడంతో ఉత్తమ వార్డు అందుకుంది. ఈ సందర్భంగా ఎంపిడివో రాధ మాట్లాడుతూ తనకు ఉత్తమ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవోను మండల ప్రజాప్రతినిధులు. కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## బోయిన్ పల్లి మండలం లో నిబంధనల విరుద్ధంగా నడుస్తున్న వెంచర్లు

**పట్టించుకోని అధికారులు**

**బోయిన్‌పల్లి, ప్రభాతవార్త ;**

బోయిన్‌పల్లి మండలంలో నిబంధనల విరుద్ధంగా ఇష్టారాజ్యంగా రియల్టర్లు వెంచర్లను ప్రారంభిస్తూ అందిన కాడికి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని పలువురు మండల వాసులు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా అన్ని గ్రామాలలో నడుస్తున్న వెంచర్లపై ప్రత్యేక నిఘా నిర్వహించి అనుమతులులేని వెంచర్లను తక్షణమే రద్దు రద్దు చేయాలని పలువురు కోరారు.

## బోయిన్ పల్లి మండల కేంద్రంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**బోయిన్ పల్లి ప్రభాతవార్త**



గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని లక్ష్యంతో బోయినపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నల్లమోహన్ తెలిపారు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో 11 ఏళ్లుగా మూతపడిన వాటర్ ప్లాంట్ ను నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలకు సురక్షితమైన అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాలని సర్పంచ్ నల్లమోహన్ దృష్టికి తీసుకురావడంతో వాటర్ ప్లాంట్ కు మరమ్మతులు చేయించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. శనివారం ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తో కలిసి సర్పంచ్ నల్ల మోహన్,వార్డు సభ్యులు మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లమోహన్ మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ధరలో సురక్షితమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో మళ్లీ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. గత 11 ఏళ్లుగా మూత పడ్డ వాటర్ ప్లాంట్ ను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. దీనిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెరుపుల చందన జలంధర్, వార్డు సభ్యులు దూస శ్రీను, వాసాల అనిత, చౌదరి శ్రీధర్, బొజ్జ నరేష్, మెరుపుల సంగీత, ఎడపల్లి లచ్చయ్య, బొద్దు రజని, కొండవేణి మల్లయ్య , అమ్మిగల్ల గోపాల్ ,ఆత్మ కమిటీ మెంబర్ గుంటి తిరుపతి ,గ్రామస్తులు , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా నుండి ప్రారంభించగా అన్ని జిల్లాల్లో ఈ పంపిణీ జరుగుతోందన్నారు. గతంలో ఉన్న పెద్ద పుస్తకం స్థానంలో సులభంగా వెంట తీసుకెళ్లేలా స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నామని, 30 వేలకు పైగా కొత్త కార్డులు మంజూరు చేశామని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ పథకం దుర్వినియోగం కాకుండా అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వం రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని వివరించారు. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న 116 జంటలకు రూ.2.50 లక్షల చొప్పున ప్రోత్సాహక డిపాజిట్ బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ శ్రీరాములు, పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల మేనేజర్ శ్రీకాంత్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి రవీందర్, తాసిల్దార్లు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు,,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ శేషయ్య సూరి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి, వ్యవసాయ శాఖ అబ్బాపూర్ రైతు వేదిక ఆవరణలో ఏవో ప్రత్యూష,ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం సుధాకర్,పోలీసు స్టేషన్ లో ఎస్సై బుద్దే మల్లేష్,వ్యవసాయ కార్యాలయంలో చైర్మన్ కొమ్మ పోచాలు,ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సంపత్ రెడ్డి,మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఎంఈఓ శ్రీరాముల లక్ష్మణ్ లతోపాటు ఆయా కార్యాలయాలలో సంబంధించిన అధికారులు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులచే జాతీయ గీతాలాపన చేసి వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలలో విద్యార్థులచే స్వాతంత్ర్య సమర యోధుల వేశాధారణతో డప్పు చెప్పుల్ల మధ్య పెద్ద ఎత్తున ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

# త్రివర్ణ పతాక రెపరెపల్లో ఎన్టీపీసీ..

-ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్టీపిసి రామగుండం తెలంగాణ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పీటీఎస్ టౌన్‌షిప్ ఎంజీ స్టేడియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత్, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత్ పాల్గొన్నారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సీఐఎస్ఎఫ్ సిబ్బంది త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. జాతీయ గీతం, కవాతు, త్రివర్ణ ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ స్వాతంత్ర్య విలువలను కాపాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జెమ్ బాలికలకు సీఎస్ఆర్ ద్వారా సైకిళ్ల పంపిణీ, ప్రతిభావంతులకు పురస్కారాలు, ఆరోగ్య-శ్రేయస్సు అవార్డులు అందజేశారు. అనంతరం ధన్వంతరి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

## అంబరాన్నంటిన 80వ స్వాతంత్ర్య వేడుకలు

దేశభక్తి చాటిన విద్యార్థుల ర్యాలీలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పట్టణంతోపాటు పల్లెల్లోనూ త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకులు, భారతమాత వేషధారణలో అలరించారు. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని డప్పు చప్పుళ్ల నడుమ నిర్వహించిన ర్యాలీలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి నినాదాలతో ప్రధాన వీధులు మార్మోగాయి. పోలీస్‌స్టేషన్‌లో సీఐ పొన్నమనేని రంజిత్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఔన్నత్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎస్ఐ చంద్రకుమార్, అదనపు ఎస్ఐ అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టి.రమేష్, పాత జెండా వద్ద వైస్‌చైర్‌పర్సన్ అంతటి పుష్పలత జెండా ఎగురవేశారు. నెహ్రూ విగ్రహం వద్ద చైర్మన్ రాధాకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో..

ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ పి.రామస్వామి, వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ రమాదేవి, గర్రెపల్లి పీహెచ్‌సీలో పీహెచ్ఎన్ సౌందర్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిఫ్ కోర్టులో జడ్జి దుర్గం గణేష్ జెండా ఆవిష్కరించారు. మండలంలోని సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, గౌరవెల్లి మురళీధర్‌రావు, భాస్కర్‌రెడ్డి, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ తదితరులు వేడుకలు నిర్వహించారు.

### పల్లెల్లోనూ పతాకావిష్కరణలు

మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. నారాయణరావుపల్లి గ్రామపంచాయతీలో నామిని రాజిరెడ్డి, గర్రెపల్లిలో వీరగోని రమేష్‌గౌడ్, రేగడి మద్దికుంటలో లావణ్య తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో కౌన్సిలర్లు జెండాలను ఎగురవేశారు. రైస్‌మిల్ అసోసియేషన్, లారీ, వ్యాన్, ఆటోడ్రైవర్ల యూనియన్లు, ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు, వివిధ సంస్థలు, ప్రధాన కూడళ్లలోనూ వేడుకలు జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య సంబరాలను ఘనంగా నిర్వహించారు.



## జిల్లా కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:**కరీంనగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్యోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం వందేమాతరం, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గద్దం లక్ష్మణ్ , గవర్నమెంట్ ప్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఏ.జీ.పి లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుమతి ప్రధానం చేశారు.

## ఉచిత యూనిఫాంల పంపిణీ

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**హొప్పదండి గ్రామీణ నిరుపేద విద్యార్థులకు తనవంతు సహయంగా స్కాట్ గైడ్స్ విద్యా ర్థులకు యూనిఫాం అందించడం అభినందనీ యమని గ్రామ సర్పంచ్ పూరం మాధవి



రాజేశం అన్నారు. మండలంలోని చాకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండిగో స్టేషనరీ,స్కూల్ యూనిఫాం" కరీంనగర్ షాపు యజమాని, అప్పిడి రాజి రెడ్డి " స్కాట్, గైడ్స్ " విద్యా ర్థులకు ఉచితంగా యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**జాతీయ పతాక రెపరెపలతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దేశభక్తి భావంతో పులకించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు, బ్యాంకులు, సహకార సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ స్వరూప, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాస్, ఐకేపీసెర్ప్ కార్యాలయంలో ఏపీఎం మల్లేశం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపాల్, పశువైద్య శాఖ కార్యాలయంలో అధికారి రాకేష్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ జీవన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, సహకార సంఘాలు, బ్యాంకులు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపిస్తూ, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులు చేసిన దేశభక్తి ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. మండలవ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో జైహింద్ నినాదాలు మార్మోగగా దేశభక్తి వెల్లువెత్తింది.





# మెట్‌పల్లి డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి డివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

మెట్‌పల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు.

పట్టణంలోని జువ్వాడి భవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మెట్‌పల్లి సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి మాధవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.


తెలంగాణ రక్షణ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలతో కలిసి వేడుకలు జరిపారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో సీఐ సురేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు తన నివాసం కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరిపారు.

మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణ బీజేపీ నాయకులు స్థానిక పాత బస్టాండ్ వద్ద, అలాగే దామన్న ఇంటి వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌రావు హాజరయ్యారు. రాష్ట్ర మాజీ సెన్సార్ బోర్డు సభ్యులు కొమిరెడ్డి విజయ ఆజాద్ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసంలో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అదేవిధంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మార్కెట్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే గ్రామాల అభివృద్ధి

**మల్లాపూర్ ప్రభాతవార్త:** మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో వాయుపుత్ర యూత్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను శనివారం యూత్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా రేగుంట జిల్లా పరిషత్, పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాలలోని ముగ్గురు విద్యార్థులకు ప్రథమ బహుమతి 5,555 ద్వితీయ 3,333 తృతీయ 2,222 చొప్పున మొత్తం 11,110 రూపాయలను విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను యూత్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బండారి వెంకటేష్, ఉపాధ్యక్షుడు బందెల నరేష్, క్యాసియర్ మూడంపల్లి రమేష్ సభ్యులు తీట్ల రాజేష్, వేములవాడ దేవరాజం, మహమ్మద్ నజీర్, కొత్తపల్లి ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత సంజయ్‌కు లేదు

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు లేదని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శనివారం మెట్‌పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టారని ఆరోపించారు. పెన్షన్లు, రైతులు, పేదల సంక్షేమంపై సంజయ్‌కు పూర్తి అవగాహన లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలు ఎదుర్కొన్న బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని కృష్ణారావు హెచ్చరించారు. కాంగ్రెస్ జిల్లా స్పోక్స్ పర్సన్, కౌన్సిలర్ బత్తుల నరేష్ మాట్లాడుతూ రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కంటే అధికంగా నిధులు ఖర్చు చేస్తోందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తొగిటి అంజయ్య, అంధె మారుతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ రైసుద్దీన్, వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, గడికందుల అజయ్, మహేష్ యాదవ్, పందిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఆశ అవార్డు అందుకున్న రబియా బేగం...

రామడుగు , ప్రభాతవార్త :

మండలం లోని దత్తో జీపేట గ్రామానికి చెందిన ఆశ వర్కర్ రబియా బేగం ఉత్తమఆశ అవార్డు ఎంపిక కాగా, 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో డి ఎం హెచ్ ఓ రాజగోపాల్ ప్రశంసా పత్రం అందచేశారు.



మెట్‌పల్లి వార్త



## సాతారం ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**మల్లాపూర్ ప్రభాతవార్త:** మండలంలోని సాతారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంపొందడం కోసం కంప్యూటర్ విద్యను అందించడానికి ప్రభుత్వం అందించిన నాలుగు కంప్యూటర్లను గ్రామ సర్పంచ్ పోతవేని నారాయణ గౌడ్ శనివారం రోజున ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం అత్యంత ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని దానిని విద్యార్థులు వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి భూమేశ్వర్,ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి,వి డి సి చైర్మన్ కటకం బుచ్చిరెడ్డి,ఏ ఏ పి సిచైర్మన్ నిఘా శ్యామల, ఎర్ర రాజయ్య, జంగ ముత్యం, ఊద్గుల శేఖర్, అచ్చ చిన్న రాజం,రాజం బొద్దు, రాజేష్,రమేష్, ఉపాధ్యాయులు అపర్ణ,రాజ్యలక్ష్మి కృ, కృష్ణ,శైలజ, వేదశ్రీ,రవళి తదితరులు పాల్గొన్నారు.



## ఓర్వలేకనే రాజకీయ నాయకులపై అసత్యపు ప్రచారం

**మల్లాపూర్, ప్రభాతవార్త:** మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో బిల్లు రాకపోవడానికి రాజకీయ నాయకుల ప్రమేయం ఉందంటూ గ్రామానికి చెందిన దోన్నాల్ అరుణ సురేష్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని గ్రామ సర్పంచ్ గొండ రాజేందర్ అన్నారు. శనివారం విలేకరులతో సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ మొదటి విడుత లో అరుణకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆర్థిక సమస్యలతో ఇల్లు నిర్మించుకోలేమని గ్రామపంచాయతీకి లిఖితపూర్వకంగా దరఖాస్తు సమర్పించి, కొద్దిరోజుల తర్వాత నిర్మాణానికి ముందుకు వచ్చి బిల్లు రాలేదంటూ,అధికారులపై స్థానిక రాజకీయ నాయకులు ఒత్తిడి తెచ్చి బిల్లు రాకుండా చూస్తున్నారనడం సమంజసం కాదన్నారు. గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో ఇప్పటివరకు ఏ ఒక్కరు బిల్లు ఆగలేదని ఓర్వలేకనే అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఇలాంటివి మానుకోవాలన్నారు.

## హైకోర్టు స్టే ఇచ్చిన సబ్‌స్టేషన్ నిర్మాణం పనులా

**- చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డప్పుల అశోక్**

చందుర్తి ఆగస్టు 15 ప్రభాతవార్త:


చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని సర్వే నంబర్ 216లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు పనులు కొనసాగిస్తున్నారని చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డప్పుల అశోక్ ఆరోపించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వృద్ధుల సంక్షేమం కోసం తమ సంస్థకు గతంలో కేటాయించిన భూమిలో 0.20 గుంటల స్థలాన్ని సబ్‌స్టేషన్ నిర్మాణానికి కేటాయించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఈ భూమిపై తమ సంస్థకు పట్టా ధ్రువపత్రం ఉన్నప్పటికీ ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ప్రభుత్వం భూమిని కేటాయించిందని తెలిపారు.దీనిపై చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిందని, ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు అధికారులు కౌంటర్ దాఖలు చేసే వరకు సర్వే నంబర్ 216 భూమికి సంబంధించి ప్రస్తుతం ఉన్న స్థితిని యథాతథంగా కొనసాగించాలని అన్ని పక్షాలను ఆదేశించిందని వెల్లడించారు. తదుపరి విచారణను సెప్టెంబర్ 8, 2026కు వాయిదా వేసిందన్నారు.అయినప్పటికీ కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి అధికారులు నిర్మాణ పనులు చేస్తున్నారని, ఇది న్యాయస్థాన ధిక్కరణ కిందకు వస్తుందని డప్పుల అశోక్ అన్నారు.వెంటనే పనులు నిలిపివేసి కోర్టు ఆదేశాలను గౌరవించాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం.. సుపరిపాలనే లక్ష్యం

- పారదర్శకత, జవాబుదారితనంతో కొనసాగుతున్న ప్రజాపాలన
- రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధిపై శ్రద్ధ
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**

ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పూర్తి పారదర్శకత మరియు జవాబుదారితనంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన సుదీర్ఘంగా వివరించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. వి.టి.ఎ.డి.ఎ కి ఇప్పటివరకు 390 కోట్లు మంజూరు కాగా మూలవాగు బ్రిడ్జి నుండి ఆలయం వరకు 47.86 కోట్లతో రోడ్డు





విస్తరణ పనులు తుది దశకు చేరాయన్నారు. ఆలయ విస్తరణ, నిత్యాన్నదాన సత్రం నిర్మాణాలకు 111.25 కోట్లు కేటాయించగా, ఇటీవలే మరో 99.40 కోట్లను ప్రభుత్వం అదనంగా మంజూరు చేసిందన్నారు. 12 కోట్లతో గుడి చెరువు బండ్ పార్కును అందుబాటులోకి తెచ్చామని, 40 అడుగుల ఆదిశివుని విగ్రహం ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతోందన్నారు. బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ తుది దశకు చేరిందని, గుడి చెరువులో 1.40 కోట్లతో బోటింగ్ ఏర్పాటుకు టెండర్లు ముగింపు దశలో ఉన్నాయని చెప్పారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పిస్తున్నామని తెలిపారు. 2025 లో 6.86 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇవ్వగా, ఈ ఏడాది మొదటి విడతగా 4.70 కోట్ల మీటర్ల ఆర్డర్ ను 133 మ్యాక్స్ సంఘాలకు కేటాయించడం ద్వారా 6 వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. స్కూల్ యూనిఫాం కోసం 30.31 లక్షల మీటర్ల వస్త్రాన్ని కొనుగోలు చేశామని నేతన్న పొదుపు పథకం కింద 4,963 మంది మరమగ్గాల కార్మికులకు 12.40 కోట్లు విడుదల చేశామని ప్రతి నెలా 5,534 మరమగ్గాల, 214 చేనేత కార్మికులకు ప్రభుత్వ వాటా జమ అవుతోందని ఆది శ్రీనివాస్ వివరించారు. జిల్లాలో నూతనంగా 24,174 రేషన్ కార్డులు మంజూరు చేశామని, మొత్తం 1,95,915 కుటుంబాలకు శనివారం నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతోందని ప్రకటించారు. సైబర్ నేరాల నియంత్రణ, మహిళల భద్రతకు పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తోందని సిఈఐఆర్ ద్వారా 80.4 శాతం మొబైల్ రికవరీ సాధించి రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని ఆది శ్రీనివాస్ అభినందించారు. సైబర్ నేరాల్లో పోగొట్టుకున్న 25 లక్షలను బాధితులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త**



భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మోర లక్ష్మీరాజం, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మునిగల రాజు, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెన్నెమనేని శ్రీధర్ రావు, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై ఉపేందర్ చారి, మండేపల్లి గ్రామ సన్ షైన్ యూత్ వద్ద కాంగ్రెస్ నేత చేన్నమనేని ప్రశాంత్, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్, తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మురళి లతో పాటు అన్ని గ్రామాల్లో సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను శనివారం ఎగురవేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, జడ్పీ కార్యాలయం ఆవరణలో ఎగురవేశారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, ఏవో రాంరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్ ప్రభాతవార్త :**



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఎండి ఫారూఖ్ శనివారం జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సర్పంచ్ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో జెండా ఆవిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్ తో పాటు, మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, కుల సంఘాల వద్ద ఎంతో ఆనందోచాలతో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తహసీల్దార్ సురేష్, రక్షక భట అధికారి అశోక్, ప్యాక్స్ చైర్మన్ రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, ఆయా శాఖల అధికారులు, పాఠశాలలు, వివిధ సంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకానికి వందనంచేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా వక్తలు గుర్తుచేశారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలములో ఆయా శాఖల్లో ఉద్యోగులుగా పని చేస్తున్న వారికి జిల్లా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ శనివారం ప్రశంస పత్రాలు అందించారు. మండల తహసీల్దార్ రాచకట్ల సురేష్, పోలీసు శాఖలోపని చేస్తున్న కొమురయ్య, లతలకు పురస్కారాలు అందజేశారు. వారు మాట్లాడుతూ మరింత సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఉత్తమ ఉద్యోగులు పేర్కొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఏ.ఓ, ఎస్.ఐ లు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 17వ బెటాలియంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు సర్దాపూర్ లోని 17వ పోలీస్ బెటాలియంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం 80వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ప్రజావాణికి ముస్తాబైన ఎంపిడిఓ కార్యాలయం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:**



సోమవారం నిర్వహించబోయే ప్రజావాణి కార్యక్రమానికి ముస్తాబాద్ ఎంపిడిఓ కార్యాలయం ముస్తాబైంది. గతములో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాలు ఇప్పుడు కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించబడుతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు సుదూరం వెళ్లే దుస్థితి తప్పిందని, గ్రామీణులకు ఉన్న సమస్యలను నేరుగా ఎంపిడిఓ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి లో విన్నవించుకోవచ్చు అని ఎంపిడిఓ లచ్చాలు తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మూడు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, అనంతరం జెడ్పీ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక అధికారి హోదాలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్రం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల అపారమైన త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. ఎన్నో కష్టాలను, అవరోధాలను ఎదుర్కొని, దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా బాధ్యతలను నిర్వర్తించాల్సిన బాధ్యతను కూడా మనపై ఉంచిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో సేవలందించాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని సూచించారు. ప్రతి పౌరుడు తన విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని కోరారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని, స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**-ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి**

**-ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:**



ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల ప్రెస్‌క్లబ్ టి యు డబ్ల్యూ జే ఐ జే యూ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి ట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 28 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. గతంలో ధర్నాలు, నిరసనలు చేపట్టినా సమస్య పరిష్కారం కాకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, హెల్త్‌కార్డులు, పిల్లల విద్యకు రాయితీలు, ఇళ్ల స్థలాలు, సీనియర్ జర్నలిస్టులకు పింఛన్లు వంటి అంశాలకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో జర్నలిస్టులు పనిచేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి కందుకూరీ శశిధర్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని స్వేచ్ఛ ఐదవ స్థానంలో వార్తలు రాసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలు ప్రభుత్వం అందజేయాలని పేర్కొన్నారు. టి యు డబ్ల్యూ జే ఐ. జె యూ జిల్లా అధ్యక్షులు చిటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి మాట్లాడుతూపార్టీలు, ఎందరో త్యాగధనుల ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరుగుతున్నామని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలి అన్నారు, ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జనగట్ల సమస్యలు పరిష్కరించాలని దాడులను అరికట్టాలని, ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, టీవీ సూర్యం, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మల్లేశం శ్రీనివాస్ , సంయుక్త కార్యదర్శి నారాయణ రెడ్డి మహేష్ , కోశాధికారి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రంజిత్ , కార్యవర్గ సభ్యులు గంగాధర్ హరీష్ , సాబీర్ సంతోష్, జిల్లా యూనియన్ నాయ కులు సిరిసిల్ల వేణు, హైదర్ అలీ, చింత నరేష్, చంద్రశేఖర్, రాజకుమార్, సీనియర్ పాత్రికేయులు వేణు గోపాల్, సురేందర్, శమ్ము, మదన్మోహన్, బండ స్వామి, ప్రవీణ్, జహీర్, సత్యం, ఆరిఫ్, రాజేష్, లక్ష్మారెడ్డి, జలంధర్ రెడ్డి, సంతోష్, హనుమంతు పటేల్, రాజిరెడ్డి, మోసిక్, తదితరులు పాల్గొన్నారు.

# జాబితాపూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జెండా వందనం



**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క సతీష్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనిశెట్టి మహేష్, ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ అంకం మమత సతీష్ వార్డు సభ్యులు బతిని నవీన ప్రశాంత్, శెట్టి లక్ష్మీ రవీందర్, గర్వందుల్లా కళ్యాణి జలంధర్, జోగం రవీందర్, సంధ్య రాజు, మోటార్ సతీష్, సట్టా నరసయ్య, రాయమల్లు, గంగారం, బండారి సంజీవ్, కందుల లాస్య శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘ నాయకులు గంగ నరసయ్య, గంగారం, బొమ్మన రాజు, నక్క వినోద్, దొనకొండ అశోక్, నీలం శేఖర్, గంగాధర మురళితో పాటు జై భీమ్ అభిమానులు నక్క చక్రి, నక్క అజయ్, చందు, సాయికుమార్, కొత్తూరు తిరుపతి తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:** పట్టణంలోని కృష్ణ నగర్ నందుగల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పరిసర ప్రాంతాలలో దేశభక్తి నినాదాలు చేస్తూ త్రివర్ణ పతాకాలతో భారీ ప్రభాత భేరి (ర్యాలీ) నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు మరియు దేశభక్తి గీతాలాపనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రసంగించారు. ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ "స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. విద్యలో రాణించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేసి దేశ భవిష్యత్తును ఉజ్జ్వలంగా తీర్చిదిద్దాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.




# జగిత్యాల వార్త



## సరస్వతి శిశు మందిర్
## పూర్వ వైభవానికి రూ.1.11 లక్షల విరాళం

**రాయికల్ ప్రభాతవార్త:**



శ్రీ సరస్వతి శిశు మందిర్ రాయికల్ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ చిలుకమర్రి పరాంకుశాచార్యుల సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడంతో పాటు విద్యా అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో ప్రముఖ న్యాయవాది చిలుకమర్రి మదన్‌మోహన్ రూ. 1,11,111 విరాళాన్ని అందజేశారు. స్వర్గీయ చిలుకమర్రి పరాంకుశాచార్యులు శిశు మందిర్ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను పెంపొందించడంలో శిశు మందిర్‌ది విశిష్ట పాత్ర అని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. శిశు మందిర్ పూర్వ వైభవం కోసం రూ. 1,11,111 విరాళం అందించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. మరింత మంది దాతలు స్పందించి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శిశు మందిర్ పూర్వాచార్యులు, పూర్వ విద్యార్థులు, శిశు మందిర్ అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రైతుల సంక్షేమం సంఘాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ఆరుముల్ల గంగారం, నీలం లక్ష్మి నర్సయ్య, తోట గంగరాజం, కొక్కుల శంకరయ్య, బేతి రాజవ్వ లక్ష్మారెడ్డి, కంకణాల లింగయ్యలతో పాటు సంఘ కార్యదర్శి గాజేంగి వేణు, సిబ్బంది రాజేష్, నవీన్, మల్లేశం, సుమన్, అజయ్, నారాయణ, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అజారుద్దీన్‌కు స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాకు విచ్చేసిన మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మంత్రివర్యులకు పూల మొక్కని అందజేసి స్వాగతం పలికారు.

# జిల్లా కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం వందేమాతరం, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ , గవర్నమెంట్



ప్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఏ.జి.పి లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుమతి ప్రధానం చేశారు.

# మానకొండూర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వాడవాడల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూరు మండల వివిధ గ్రామాలల్లోని వాడవాడల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల ప్రజలు శనివారం ఘనంగా నిర్వహించారు. మానకొండూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ పాఠ శాలలు, ప్రైవేట్ కళాశాల, పాఠశాలతో పాటు మానకొండూర్, దేవంపల్లి, ఊటూర్, గట్టు దుద్దనపల్లి సొసైటీలో సంఘం చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య, గంగుల రామ్ రెడ్డి, ర్నోటాల లక్ష్మారెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. మండల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ తాహసిల్దార్ విజయ్ కుమార్, మానకొండూరు పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వరలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వెల్ది ప్రభుత్వ హైస్కూల్లో ఎంఈఓ రాపెల్లి శ్రీనివాస్, వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ మల్లి ఓదెలు, మండల కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కంది రాజిరెడ్డి, ద్యావ



శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి శేఖర్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలోని వివిధ గ్రామా పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామ సర్పంచులు జెండా ఎగరవేశారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని అన్ని కుల వర్గాల సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

శనివారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అధ్యక్షతన జరిగిన బస్సు యాత్ర సమావేశంలో మాట్లాడుతూకల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర కు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యంవి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గౌడ సంక్షేమానికి కల్లుగీత కార్మికుల ఉపాధికి బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని, గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగీత కార్మికులకుపెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్ గ్రేషియా 10 లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని అన్నారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా 20 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ ఇవ్వలేదని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా ఎవరి దరఖాస్తులు స్వీకరించడం లేదని అన్నారు. మేము కొత్తగా కోరికలు ఏమి కోరడం లేదని మీరిచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ఇస్తుందన్నారు. తాటి



ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. నందనములోని నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు, సంక్షేమాని కి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. గీత కార్మికుల సమ స్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారుఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊష గౌని వెంకట నరసయ్య ,గౌని వెంకన్న ,గౌని సాంబయ్య కార్యదర్శులు బూడిద గోపి, ఎస్ రమేష్ గౌడ్ , బూడిద గోపి, కొండం కరుణాకర్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, బుర్ర సుధాకర్ ,మొక్క నాగేశ్వరావు, పాలకూరి జగన్, మండల అధ్యక్షులు చంద్ర గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సంపతి గౌడ్, గోపగోని సంపతి గౌడ్, సుదర్శన్ గౌడ్, గట్టు మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పాలకవర్గ సభ్యులతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం నగరపాలక సంస్థ పరిధిలో విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రతిభా ప్రశంస పత్రాలను అందజేసారు. అనంతం మన్సిపల్ ఎప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో జరిగిన జాతీయ జెండా వేడుకలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న బిఆర్ఎస్ సర్పంచ్ ?

మరో రెండు గ్రామాల సర్పంచ్‌లు కూడా ఇదే బాట ?

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు విచిత్రంగా నెలకొన్నాయి. చిగురుమామిడి మండలం లోని ఓ గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ గా గెలుపొంది ఆరు నెలలు కూడా గడవక ముందే అదే పార్టీకి రాం రాం చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. సదరు సర్పంచ్ పార్టీ మారుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు శుక్రవారం మంతనాలు కూడా జరిపినట్లు, బుజ్జగించినట్లు తెలిసింది. కానీ సర్పంచ్ ససేమిరా ఒప్పుకునేది లేదని అన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీకి చెందిన మరో కొందరు నేతలు సైతం పార్టీని వీడటానికి సిద్ధపడుతున్నారని ఆ పార్టీకి చెందిన నేతల గుస గుసలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. మరో రెండు గ్రామాల సర్పంచ్ లు కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నట్లుగా సమాచారం. గ్రామాల అభివృద్ధి కోసం పార్టీలు మారుతున్నారా ? లేదా బిఆర్ఎస్ పార్టీలో ఇముడలేక, విధానాలు నచ్చక పార్టీని వీడుతున్నారా ? తెలియాల్సి ఉన్నది.

# ఎన్ఎస్ఓ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



కరీంనగర్‌లోని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ ఉపప్రాంత కార్యాలయం ఆధ్వర్యంలో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎస్ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది దేశ స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గోవర్ధన శ్రీనివాసరావు, కొమ్మినేని సుధాకర్, గణాంక శాఖ అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, అంకిత్ రస్తోగి, మెహతాబ్ అ్నల, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

మండలంలోని అల్గునూర్ లో గల సీఓఈ గురుకుల పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించగా, జూనియర్ సివిల్ జడ్జి బానోతు రాజేశ్వర్ హాజరై విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం, పార్లమెంట్, బిల్లుల రూపకల్పన విధివిధానాలతో పాటూ వాహన చట్టాలు, సోషల్మీడియా, మైనర్ డ్రైవింగ్ అంశాలపై విపులంగా వివరించారు. అలాగే గురుకులంలో కొన్ని రూల్స్ను విద్యార్థులతో రూపొందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆటాపాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ న్యాయవాదులు మహేష్, తన్మయి, మోనిక, ప్రిన్సిపల్ మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో.. పట్టణాల్లో.. అంబరాన్నంటిని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జమ్మికుంట/ హుజురాబాద్,ప్రభాతవార్త:



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, కమలాపూర్, శంకరపట్నం మండల కేంద్రాలతో పాటు ఊరురా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ కేంద్రాలలో మువ్వన్నెల జెండాను ప్రజలు ఘనంగా ముద్దాడారు. ఎక్కడ చూసిన జాతీయ పతకాల పల్లెల్లో, పట్టణాలలో జాతీయ పతకాల రెపరెపలు వీధి, వీధిన దర్శనమిచ్చాయి. హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, జాతీయ పతకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేసారు. హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నాయక్‌వాడి జలకుమారి, హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఛైర్ పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), ఎసిపి కార్యాలయంలో వాసంశెట్టి మాధవి, హుజురాబాద్ కోర్టు ఆవరణ లో



సీనియర్‌సివిల్ జడ్జి పిబి కిరణ్‌కుమార్, మేజిస్ట్రేట్ ఈశ్వర్‌నాథ్, తహసిల్దార్ కార్యాలయం లో జక్కని నరేందర్, ఎంపిడివో తుర్పాటి సునీత, హుజురాబాద్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రర్ యండి ఇంతియాజ్ అహ్మద్, పట్టణ సర్కిల్ కార్యాలయంలో సిఐ కర్ణాకర్, రూరల్ సిఐ వి శ్రీనివాస్ ఎక్సైజ్ కార్యాలయంలో సిఐలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఎంవిఐ కంచె వేణు, హుజురాబాద్ ఆర్టిసీ డిపోలు డిఎం వి



రవీంద్రానాథ్, ఎమ్మార్సి కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాస్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎడిఎ సునీత, జమ్మికుంట మండల తహసిల్దార్ గడ్డం సుధాకర్, ఎంపిడివో పద్మావతి, సహాకార సంఘాల ఛైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట ఎమ్మార్సీ కార్యాలయంలో హేమలత, సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సిఐ రామకృష్ణగౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్, జమ్మికుంట ఎక్సైజ్ సిఐ మాధవిలత, ఇల్లందకుంట మండల తహసిల్దార్ మనోజ్‌కుమార్, ఎంపిడివో విజయ్ కుమార్, ఎస్సై క్రాంతి కుమార్, తుమ్మనపల్లి సింగిల్ విండో కార్యాలయంలో ఛైర్మన్ సుగుణాకర్ రెడ్డి, హుజురాబాద్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్, హుజురాబాద్ నియోజకవర్గంలో



ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, విద్యాసంస్థలలో డివిజన్ పరిధిలోని అన్ని గ్రామపంచాయితీలలో ఘనంగా జాతీయ పతకాలను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆర్డీవో జలకుమారి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పొరాట ప్రతిభ వల్ల దేశానికి స్వాతంత్ర్యం సిద్ధి ంచిందని, వారి ఆశయాల సాధనకు మనమంత ముందుకు కట్టుబడి నడవాలని, వారి ఆశయాలను మనం సాధించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని ఆర్డీవో జలకుమారి అన్నారు. మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున్, కిషన్‌లు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఈరోజు భారత దేశం మొదటి వరుసలో నిలిచిందని, అది భారత దేశ ప్రజల సమిష్టి కృషి అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం ఇతర ప్రపంచ దేశాలకు స్ఫూర్తినిచ్చిందని, రానున్న రోజుల్లో ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక దిక్సూచిగా నిలుస్తుందని వారు కొనియాడారు. మున్సిపాలిటీల మున్సిపల్ అధికారులతో పాటు సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్‌లు, గ్రామ పంచాయితీలలో గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాతవార్త:

వీణవంక మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ 38 వ జన్మదిన వేడుక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ ఆధ్వర్యములో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షునితో పాటు కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంతే కాకుండా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం అధ్యక్షుడు, సీనియర్ నేత గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు హుస్సేను లు మాట్లాడుతూ తన తాతా స్వర్గీయ మాజీ రాజేశ్వర్ రావు స్ఫూర్తి గా రాజకీయ రంగములో చిన్న వయస్సులోనే అరంగ్రేటం చేశారని, రాబోయే ఎన్నికల్లోహుజురాబాద్ ప్రజలఆశీస్సుల తో గెలవాలని ఆకాంక్షించారు. కాగా మండలములోని ఘనముక్కల గ్రామములో గ్రామశాఖ అధ్యక్షుడు మిరియాల సమ్మిరెడ్డి ఆధ్వర్యములో ప్రణవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలీల సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి



సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నామని విజేందర్, సర్పంచ్ మాదజీ మార్కెట్ డైరెక్టర్ సునీల్, సతీష్, శ్రీపతి రెడ్డి, రషీద్, ధర్మ కర్త మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, అనూష సతీష్ నేతలు మోటము శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ, పత్తి సమిరెడ్డి, చొక్కరావు, అడిగొప్పుల సంపత్, మేకల రవీందర్ రెడ్డి, నాగిడి రాంరెడ్డి, కుర్మిండ్ల తిరుపతి, మందారపు నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరం

న్యాయమూర్తి పి.బి. కిరణ్ కుమార్


జమ్మికుంట / హుజురాబాద్,ప్రభాతవార్త:




సమాజంలో జీవించే ప్రతి పౌరుడికి చట్టాలపై కనీస అవగాహన ఉండటం అత్యవసరమని, తద్వారా తమ హక్కులను సులభంగా కాపాడుకోవచ్చని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఖన్యాయ విజ్ఞాన సదస్సుఖిలో ఆయన మాట్లాడుతూ... న్యాయం పొందడం కేవలం ధనికులకే పరిమితం కాదని, పేదలకు సైతం కోర్టుల ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందుతుందని భరోసా ఇచ్చారు. సమాజంలో మనం ఎటువంటి తప్పులు చేయకూడదని గుర్తుచేస్తూనే, మనకు అన్యాయం జరిగినప్పుడు లేదా మన హక్కులకు భంగం వాటిల్లినప్పుడు చట్టాన్ని ఆశ్రయించి న్యాయం ఎలా పొందాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే చట్టాలపై పరిజ్ఞానం పెంచుకోవడం వల్ల భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడమే కాకుండా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు సత్యప్రసాద్, సంజీవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల రక్తదానం

వీణవంక,ప్రభాతవార్త:



హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం హుజురాబాద్ పట్టణములో ఏర్పాటు చేసిన రక్త ధన శిబిరం లో వీణవంక మండలములోని కిష్టం పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలీల సత్యనారాయణ, ఆ గ్రామ సర్పంచ్ తిరుమల శంకర్, మల్లన్న పల్లి గ్రామానికి చెందిన గట్టయ్యలు రక్త దానం చేశారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు తాళ్లపల్లి శంకరయ్య స్మారక పురస్కారాలు అందజేత

హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:

హుజురాబాద్ మండలంలోని జూపాక గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు తాళ్లపల్లి శంకరయ్య స్మారక నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కుమారులు తాళ్లపల్లి అమరేందర్, రాజేందర్, అశోక్ లు విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసి అభినందించారు. గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గత ఎనిమిదేళ్లుగా తాము ఈ పురస్కారాలు అందజేస్తున్నట్లు దాతలు తెలిపారు. ఇందులో భాగంగా 10వ తరగతి టాపర్లు ఇల్లందుల చరణ్, తాళ్లపల్లి ఋషికలతో పాటు, జవహర్ నవోదయ విద్యాలయంలో



సీటు సాధించిన పిండి హరిణికి నగదు బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి స్వప్న, ఉప సర్పంచ్ గిన్నారపు మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరాంకుశం వెంకటేశ్వర స్వామి, పంచాయతీ కార్యదర్శి బానోతు పరశురాములు, ఏయంసి ఛైర్మన్ షహనాద్ సుల్తాన, కేతిరి రాజిరెడ్డి, రూపురెడ్డి మల్లారెడ్డి, గోలి శంకర్, లింగం, పంజాల రాజయ్య, సమ్మెట సదయ్య, తక్కెళ్ళపల్లి మాధవ రావు, బి. లక్ష్మి, పి. శ్రీనివాస్, బండ శ్రీనివాస్, సర్వర్, జాన్ సునీల్, సబితా రెడ్డి, ప్రసన్న, లక్ష్మి, చేపూరు రవళి, మారపల్లి లక్ష్మి, నిరంజన్ రెడ్డి, గురుకుంట్ల రాజు, లావణ్య, ఎంజాల రవళిక, చేపూరు రవి, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పోలీసులు సమన్వయంతో సురక్షిత సమాజ నిర్మాణం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** ప్రజలు పోలీసులు సమన్వయంతో సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ప్రాణబలిదానాలు చిరస్మరణీయమని, వారి ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం లభించిన ఈ రోజు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన చారిత్రక ఘట్టమని తెలిపారు. అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణతో పాటు విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం పోలీసుల ప్రధాన బాధ్యతలని స్పష్టం చేశారు. సేవాభావం, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, రమేష్, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్, సందీప్, సంధ్య, సీసీ సందీప్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అంతర్గాం, ప్రభాత వార్త :** అంతర్గాం మండలంలోని ఆయా గ్రామాలతో పాటు రామగుండం పట్టణంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ ఏరియా అక్బర్ నగర్ లో, కుందనపల్లి ఇందిరమ్మ కాలనీలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యా రాణి పోచం, రామగుండం, అంతర్గాం తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్ లు పడాల ప్రసాద్ రావు, రవీందర్, ఎస్. ఐ. లు బోయ వెంకట స్వామి, గుండేటి సంధ్యా రాణి, అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్, బి ఆర్ ఎస్ నాయకులు పుట్ట శ్రీనివాస్, ఎక్లాస్ పూర్, బ్రాహ్మణపల్లి, గోలివాడ గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, ఆయా గ్రామాల్లో సర్పంచ్ లు గాదె స్రవంతి సుధాకర్, ఆరుకటి కొమురయ్య యాదవ్, దారవేణి సాయి కుమార్, అంగోతు రవి కుమార్, గుమ్ముల మల్లేష్ తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు అనంతరం కార్యక్రమాలకు హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనపరిచిన 10వ తరగతి విద్యార్థులకు బహుమతి ప్రధానం

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన ప్రభుత్వ సెకండరీ స్కూల్ విద్యార్థులకు నాంపల్లి ఫౌండేషన్ చేయూత అందించింది. ఈ మేరకు శనివారం రోజున స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గత సంవత్సరం 10 వ తరగతి స్కూల్ ఫస్ట్ వచ్చిన గుడిపెల్లి ప్రసాద్ వాళ్ళ కుమారుడు మణిక్రాంత్ కు (560/600) వచ్చిన విద్యార్థికి 5000/రూ,, స్కూల్ సెకండ్ వచ్చిన తీగల కనుకయ్య కుమార్తె మధుప్రియ కు (540/600) వచ్చిన విద్యార్థినికి 3000/ రూపాయలు నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ తరుపున గ్రామ సర్పంచ్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు నాంపల్లి సంపత్ వారికి డబ్బులు అందించి, అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా



చదువుకొని తల్లితండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు చేయూతను అందించిన నాంపల్లి ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి కి, సర్పంచ్ కి పిల్లల తల్లితండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉపసర్పంచ్ దావు సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో శనివారం స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్కార్యాలయంలో తహసీల్దార్ డాక్టర్ రాముడు గౌడ్, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో సురేందర్ కుమార్ గౌడ్ సింగిల్ విండో కార్యాలయం లో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఏవో సంధ్య ఐకెపీ కార్యాలయంలో ఏపీఎం లవ కుమార్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై గట్ల సుధాకర్ వ్యవసాయ కార్యాలయంలో రామిడి తిరుపతిరెడ్డి ప్రభుత్వ ఆసు పత్రిలో డాక్టర్ శ్రీనివాస్, మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఎంఈఓ మహేష్ తోపాటు ఆయా కార్యాలయాలలో సంబంధించిన అది. కారులు జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులచే జాతీయ గీతాలాపన చేసి వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. తాసిల్దార్ కార్యాలయం లో స్వతంత్ర సమరయోధుడు ఎర్రబాటి రాజేశ్వరరావును తాసిల్దార్ రాముడు సన్మానించారు. ఆయా పాఠశాలలో విద్యార్థులచే స్వాతంత్ర్య సమర యోధుల వేశాధారణతో డప్పు చెప్పుల్ల మధ్య పెద్ద ఎత్తున ర్యాలీనిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

## ఓదెలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రభుత్వ కార్యాలయం వద్ద రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో



పాటు వివిధ గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జడ్జి మంజుల జాతీయ జెండా ఎగర వేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వనజ, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో అనిల్ రెడ్డి, పొత్కపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సనత్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అలాగే ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ సహబజ్ ఖాన్, ఏవో కార్యాలయం వద్ద బి భాస్కర్, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఐకెపి కార్యాలయం వద్ద ఏపిఎం సంపత్, వివిధ ప్రభుత్వ కాలేజీలలో ప్రభుత్వ పాఠశాలలో ఆయా కార్యాలయాల వద్ద పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అలాగే ప్రెస్‌క్లబ్ వద్ద ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్, పెరిక సంఘం అధ్యక్షులు కానుగంటి శంకరయ్య జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వివిధ కార్యాలయాల అధికారులు సిబ్బంది వివిధ సంఘాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీపీఎఫ్ అధ్యక్షుడు డా. ఎం. ప్రకాష్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని 7బి కాలనీలోని జాయ్ అండ్ జాయిస్ మినిస్ట్రీస్‌లో శనివారం చర్చ్ పాస్టర్స్ ఫెలోషిప్ (సీపీఎఫ్) ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు సీపీఎఫ్ అధ్యక్షుడు రెవ. డా. ఎం. ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు వందనం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ప్రజల మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ కర్రావుల దేవిడ్, మాజీ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ పాల్గొన్నారు. సీపీఎఫ్ ప్రధాన కార్యదర్శి పాస్టర్ జి. థామస్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్, కోశాధికారి పాస్టర్ ఎల్. రాజేష్, కార్యనిర్వాహక సభ్యులు పాస్టర్లు పి. ఇశ్రాయేలు, కె. అభిషేక్ పాల్, ఎ. ఎలిషా తదితరులు పాల్గొన్నారు. రామగుండం నియోజకవర్గంతో పాటు పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పాస్టర్లు, సంఘ విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో దేశభక్తి, ఐక్యతను చాటుతూ జాతీయ పతాకానికి వందనం చేశారు.

## జిల్లా ఆస్పత్రిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, అధికారులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీహెచ్ఓ శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, ప్రజాసేవా స్ఫూర్తితో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణ రావు చేతుల మీదుగా డీసీహెచ్ఓ శ్రీధర్ ఉత్తమ వైద్యుడిగా అవార్డు అందుకున్నారు. వైద్య రంగంలో విశేష సేవలు అందించినందుకు ఈ పురస్కారం లభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు శ్రీధర్ చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. శ్రీధర్, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, అనిత ప్రియదర్శిని, సీనియర్ అసిస్టెంట్ సామంత్, ఆస్పత్రి వైద్యులు, నర్సులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# ఎందరో త్యాగధనుల ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చింది

– వారి ఆశయాలు ఆకాంక్షలకు కనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తుంది.

– చొప్పదండి ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం.

చొప్పదండి,ప్రభాతవార్త:

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల నాయకులు, విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం.అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల, మహానుభావుల ప్రాణ త్యాగాల వల్ల మన దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పరిపాలన అందిస్తుం దని తెలియజేశారు.చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ఆధ్వర్యం లో జాతీయ జెండా ను ఎగురవేయగా, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసారు.మండల కేంద్రములోని ఎన్ టి ఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగురవేసి పట్టణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు



నిజానవురం చందు. ఇట్టి కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, మునిగాల రాజేందర్, మునగాల సుధాకర్, వల్లాల కృష్ణ హరి, సత్తు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్,కోలపురి శ్రీకాంత్,మచ్చ రమేష్,అనుమల్ల సత్యం,కళ్యాణపు శ్రీనివాస్, మున్సిపల్ పాలకవర్గం,సింగిల్ విండో పాలకవర్గం,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు,ప్రజా ప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## పద్మశాలి సేవాసంఘం అధ్యక్షునిగా కొక్కుల రాజు

మల్యాల,ప్రభాతవార్త:



మల్యాల పట్టణంలోని హనుమాన్ వీధి పద్మశాలి సేవాసంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా బొట్ల ప్రసాద్,సంఘం అధ్యక్షునిగా కొక్కుల రాజును ఎన్నుకున్నారు,ఉపాధ్యక్షునిగా తాటిపాముల శ్రీహరి, కార్యదర్శిగా అడువాల కృష్ణ, సహాయ కార్యదర్శిగా అర్పనపల్లి రాజనర్సు,కోశాధికారిగా గుండేటి రమేష్, కార్యవర్గ సభ్యులుగా కుసుమ రాజయ్య,సామల రవి,ఆడెపు హరికృష్ణ, తాటిపాముల ఆంజనేయులు, భేతి లక్ష్మీనారాయణ, కొక్కుల వేణు ఎన్నికయ్యారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే

ఆరోగ్యకరమైన సమాజానికి పునాది భారత వాలంటీర్ చల్లా అనూష్

చొప్పదండి,ప్రభాతవార్త:



మైభారత్,నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాన్ని స్థానిక శ్రీ చైతన్య కళాశాల ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రత,చెత్త తొలగింపు,స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మై భారత్ వాలంటీర్ చల్లా అనూష్ మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను తమ బాధ్యతగా భావించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరి నిత్య జీవితంలో ఒక భాగం కావాలని చల్లా అనూష్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం,పరిసరాల పరిశుభ్రతను కాపాడటం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, కళాశాల డైరెక్టర్ సంతగాని అనిల్, ఎండీ ఆసిఫ్,అనుకరి సాయికృష్ణ,కోటగిరి ప్రశాంత్,మునిగంటి రాజు,జాగిరి రాజేందర్,బొడిగె ఆదిత్య, అజయ్ , కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరిట్ స్టూడెంట్స్ కు క్యాష్ ప్రైజ్

రామడుగు, ప్రభాతవార్త:



మండలంలోని గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి గణితంలో 10/10 మెరిట్ సాధించిన ఆరుగురు విద్యార్థులు ఆయేషాసిద్దిక్, యం. కీర్తన, యం. మనస్విని, ఎన్. వైష్ణవి, యం. శేషికుమార్, కే. ప్రణయ్, సైన్స్ లో 10/10 యం. కీర్తన, యం. మనస్విని లకు క్యాష్ ప్రైజ్ మేమేంటోలను గుండి పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్..భగవంతయ్య చేతుల మీదుగా గణిత ఉపాధ్యాయు రాలు కే.మంజుల,సైన్స్ ఉపాధ్యాయురాలు కవిత సంయుక్తం గా అంద జేశారు.ఈ సందర్భంగాఉపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ విద్యార్థు లు భవిష్యత్ లో చదువులో మంచి గుర్తింపు తెచ్చుకొని, ఉద్యోగా లు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలన్నారు.క్యాష్ ప్రైజ్, మెమోంటో లతో పాటుగా మెడల్స్ అందించిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు ఎస్. భగవంతయ్య, ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు కృతజ్ఞత లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

మల్యాల,ప్రభాతవార్త:



80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మల్యాల మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ జయసింహారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి కార్యాలయంలో ఈవో అంజన రెడ్డి, స్థానిక గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ జయ, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మార్కండేయ ఆలయం వద్ద పద్మశాలి సంఘం అధ్యక్షులు బోధ గోవర్ధన్, కొండా లక్ష్మణ్ విగ్రహం వద్దమండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ముల్కమల్లయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు, భవన నిర్మాణ కార్మిక సంఘం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు,కార్యక్రమంలో అధ్యక్షులు దప్పు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ సురేష్, ప్రధాన కార్యదర్శి మల్యాల రాజయ్య, కోశాధికారి కొక్కు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


## టెన్త్ టాపర్ కు పారితోషికం అందజేత

మల్యాల,ప్రభాతవార్త:

మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ హైస్కూల్లో ఇటీవల టెన్త్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన కొను వర్షిని అనే విద్యార్థికి శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్ రూ 5016 నగదు పారితోషికాన్ని అందజేశారు.ఈ సందర్భంగా, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా అనిల్ సూచించారు.

## స్టేట్ టాపర్ కి నగదు బహుమతి అందించిన సర్పంచ్ మొహీజ్

రామడుగు, ప్రభాతవార్త:




రామడుగు మోడల్ స్కూల్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థిని కదారి రిష్మిత ఇంటర్ ప్రథమ సంవత్సరం 470 మార్కులకుగాను 469 మార్కులు సాధించి తెలంగాణ స్టేట్ టాపర్ గా నిలిచింది. ఈ కార్యక్రమం కు ముఖ్యతిథిగా గజరైన రామడుగు గ్రామ యువ సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ తన స్వంత ఖర్చులతో కదారి రిష్మీత కు 5,000 రూపాయలు నగదు బహుమతిని అందించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కదారి రిష్మిత లాగా మిగతా విద్యార్థులందరూ కూడా కష్టపడి చదివి ర్యాంకులు సాధించి స్కూల్ కి వారి తల్లి తండ్రులకు ,గ్రామానికి పేరు ప్రతిష్ఠతలు తీసుకువచ్చి మంచి భవిష్యత్తును సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ , ఉపసర్పంచ్ పెండోట రాజు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, ఆరీఫ్,కర్నె శ్రీలత శ్రీనివాస్, నీలం అరుణ లక్ష్మణ్, కారుపాకల నరేష్, మ్యాదారం అర్చన అనిల్, సిరికొండ పల్లవి సాయితేజ్,రాగం స్వప్న రవి,సామంతుల సుజాత తిరుపతి,చంద అనిల్,మామిడి శ్రవణ్,మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం గ్రామస్తులు ,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటీసీ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండల మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య సతీమణి మాజీ ఎంపిటీసీ సత్తు సత్తవ్వ అనారోగ్యంతో మృతి చెందారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సత్తవ్వ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అంత్యక్రియల్లో పాల్గొని స్వయంగా పాడె మోశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వేములవాడ వార్త

## చందుర్తి మండలం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చందుర్తి : ప్రభాతవార్త



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చందుర్తి మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బస్టాండ్ కూడలి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ జాతీయ జెండా ఎగరవేశారు. పోలీస్ స్టేషన్ లో సిఐ రవీందర్. ఎమ్మార్వో కార్యాలయంలో తాహాసిల్దార్ భూపతి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాద. సెస్ కార్యాలయంలో డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు. సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ తిప్పని





శ్రీనివాస్. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి వేణుమాధవ్. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు మేనేజర్ గుడిసె విజయ్. కేడీసీసీ బ్యాంకు వద్ద మేనేజర్ అజయ్. విద్య వనరుల కేంద్రంలో విద్యాధికారి వినయ్ కుమార్. కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేక అధికారి కల్పన. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి. బి ఆర్ఎస్ జండా వద్ద అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య. బిజెపి జెండా వద్ద అధ్యక్షులు మొకేలే విజేందర్. గ్రామపంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ పులి సత్యం. సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ జగదీష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు. అన్ని గ్రామ పంచాయ తీల్లో సర్పంచులు కులసంఘాల వద్ద అధ్యక్షులు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి,

## కాంగ్రెస్‌తోనే సంక్షేమం దేశ ప్రగతి

**వేములవాడలో జాతీయ జెండా ఆవిష్కరించిన సోయినేని కరుణాకర్**

**వేములవాడ రూరల్ ,ప్రభాతవార్త:**

వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలాధ్యక్షులు సోయినేని కరుణాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించు కుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ వంటి పథకాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ, భారతదేశం సుభిక్షంగా ఉంటాయని స్పష్టం చేశారు.దేశ స్వాతంత్రం కోసం పోరాడి, ఎందరో నాయకుల త్యాగాలతో నిర్మితమైన పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. స్వాతంత్ర్యానంతరం ఖిగరీబీ హటావోఖి, ఉపాధి హామీ పథకం, పంచవర్ష ప్రణాళికలు, విద్యా, రవాణా, రైల్వే, విమానయాన రంగాలు, మరియు ఖిఇస్రోఖి లాంటి ప్రతిష్టాత్మక వ్యవస్థలను తెచ్చి భారతదేశాన్ని ప్రపంచంలోనే



ముందంజలో నిలిపిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తుచేశారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హిందూ, ముస్లిం మతాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ, ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేస్తూ దేశాన్ని అప్పులపాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రజలు బీజేపీ వైఖరిని గమనించి, అప్రమత్తంగా ఉండాలని సోయినేని కరుణాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడ వాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

రుద్రంగి ప్రభాత వార్త :



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంలో వాడ వాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తాహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో పుష్పలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో నట్రాజ్, పోలీస్టేషన్ పరిధిలో ఎస్ఐ మోతిరాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ చెలుకల తిరుపతి, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గండి నారాయణ, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు గసికంటి రాజు, ఆదర్శయూత్ సంఘ భవనంలో యూత్ అధ్యక్షుడు నాగులపెల్లి సంతోష్, హమాలీ సంఘం వద్ద అద్యక్షుడు అల్లూరి గణేష్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వార్డు సభ్యురాలు శీలం స్వాతి మీనయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్, ప్రభుత్వ పాఠశాలలో ప్రదానోపద్యాయుడు సమ్మిరెడ్డి, కేరళ గ్లోబల్ హై స్కూల్లో ప్రిన్సిపాల్ లతిక జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వివిద పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో ఆట పాటలతో ప్రదాన కూడలిలలో ర్యాలీ నిర్వహించారు.

## కోనరావుపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీలు నిర్వహిస్తూ దేశభక్తి నినాదాలతో వీధుల్లో సందడి చేశారు.కోనరావుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు యాస శ్రీనివాస్, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మస్కూరి కాశీరాం,తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజ్యం సెస్ కార్యాలయం వద్ద సెస్ఏ ఈ దివ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సురేష్, తెలంగాణ తల్లి విగ్రహం మండల మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, బిజెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు మిరియాల్కర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు మానుక సత్యం,లు జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో ప్రధానో పాధ్యాయుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.

## భీమేశ్వర సదన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని భీమేశ్వర సదన్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:15 గంటలకు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్.రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈవో కార్యక్రమ స్థలానికి చేరుకోగానే ఎస్పీఎఫ్ సిబ్బంది గార్డు ఆఫ్ ఆనర్‌తో ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఈవో ఎల్.రమాదేవి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం ఎంతో మంది మహానీయుల త్యాగాలు, పోరాటాలు, అంకితభావం ఫలితంగా సిద్ధించిందని అన్నారు. వారి త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిఈఓ నవీన్, ఈఈ రాజేష్, ఆలయ అధికారులు, ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు, హోంగార్డులు, భక్తులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## వేలాది మంది త్యాగధనుల కష్టం వల్లే దేశానికి స్వాతంత్ర్యం

**– వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడ, ప్రభాతవార్త:**



మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం వెనుక వేలాది మంది త్యాగధనుల కష్టం ఉందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వమించారు. మున్సిపల్ పాలక వర్గం ఏర్పడిన తర్వాత ఇది తొలి స్వాతంత్ర్య దినోత్సవం కావడం విశేషం. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ భవనంపై చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ పాలక వర్గం తరుపున తొలిసారి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయులు చూపిన ధైర్యం, చేసిన పోరాటాలు ప్రతీ ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి ఆశయాలకు అనుగునంగా ప్రతీ ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశంలోనే అగ్రగామిగా దూసుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, కో ఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్రం లభించిందని అన్నారు. వారి ఆశయాను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, సమగ్ర ప్రగతి, జాతీయ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి వైపు వేగంగా ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల పోరాటాల, ప్రాణ త్యాగాల వల్లనే స్వాతంత్రం వచ్చిందని కానీ ఎంతోమంది వీరుల పేర్లు బహిర్గతం కాకుండా ప్రపంచానికి తప్పుడు చరిత్ర చూపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 యేండ్లు పాలించి చేయలేని అభివృద్ధి ఇప్పుడు మోదీ ప్రభుత్వం 11 యేండ్లలో చేసి చూపించిందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా ప్రజలు బీజేపీ పార్టీని ఆశీర్వదిస్తారని హాషాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు యాదవ్, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్ కార్యదర్శులు కొత్త కమలాకర్, మహిళ అధ్యక్షురాలు రొడ్డ వరలక్ష్మి, ఓబీసీ అధ్యక్షుడు మైద్నా సందీప్ ,నాయకులు రంజిత్, కలికోట రమణ చారి, ఆదిత్య, సతీష్, రాజేష్ యువకులు కృష్ణాకర్, సనత్, వేణు, రమణ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని వార్త

## నవ భారత నిర్మాణంలో అందరి భాగస్వామ్యం అవసరం

ముత్తారం మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఆకోజు అశోక్ చారి

స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:



నవ భారత నిర్మాణంలో అందరి భాగస్వామ్యం అవసరమని ముత్తారం మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఆకోజు అశోక్ చారి అన్నారు. ముత్తారం మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారం మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఆకోజు అశోక్ చారి జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన స్వేచ్ఛకు చిహ్నం, మన సార్వభౌమాధికారానికి ప్రతీక స్వాతంత్ర్య దినోత్సవమని, మన త్యాగధనుల అమరత్వానికి, భారతీయుల ఐక్యతకు పతాక రూపమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామగిరి సత్యనారాయణచారి, కోశాధికారి ఆకోజు జగదీశ్వరచారి, సంఘ సభ్యులు మారుపాక మధుకర్ చారి, మారుపాక కరుణాకరచారి, మారుపాక సతీష్ చారి, ఆకోజు నవీన్ చారి, రామగిరి నాగభూషణం చారి, ఉప్పుల సదానంద చారి తదితరులున్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంథని పట్టణంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంఘ భవన కార్యాలయం వద్ద సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకు వచ్చిన మహనీయులను గుర్తు చేశారు. వారు చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశానికి స్వాతంత్రం వచ్చిందని ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాల నడుస్తుందని అన్నారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, గౌరవాధ్యక్షుడు ఎమ్మెస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తోపాటు మున్సిపల్ చైర్మన్ ఓ డ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగర వేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కుదుదుల వెంకన్న సింగరేణి కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ సురేష్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆరిఫ్ఉద్దీన్, రెడ్డి సంఘం కార్యాలయంలో రెడ్డి సంఘ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, వివిధ పార్టీల జెండాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు జెండా విష్కరణ చేశారు. ఉదయం ఉదయం వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రభాత భేరి నిర్వహించిన నిర్వహించి పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు.

## ముత్తారంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలతో మండలంలోని అన్ని గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐ ఎన్.రవికుమార్, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ హరిప్రసాద్, ప్రభుత్వ వైద్య శాలలో వైద్యాధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.



అదేవిధంగా కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరిస్తూ, ఆధునిక భారత నిర్మాణం కోసం అందరూ కలిసి కట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు, బుక్కులు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.

## కేశనపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ముత్తారం, ప్రభాతవార్త:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలం కేశనపల్లిలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్మరిస్తూ వారు దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ రామగాళ్ల పోచమ్మ మధు, మాజీ ఉప్ప సర్పంచ్ తాత స్వప్న బాలు, సింగల్ విండో డైరెక్టర్ గిరి వీరేందర్, షేరు రమేష్, మాజీ ఎంపీటీసీ పప్పు స్వరూప చంద్రమోళి, రామగాళ్ల రమేష్, కందుల మహేష్, గాజుల శ్రీనివాస్, నాగుల కృష్ణ, ఏరావేనా భీమేష్, జంగ్గా స్వామి,

## విద్యార్థులకు నగదు బహుమతి అందజేసిన సర్పంచ్

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం చందనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతిని గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ శనివారం అందజేశారు. గత సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి హాసినికి 3000 రూపాయలు రెండో బహుమతి విద్యార్థి సుశాంత్ కు 2000 రూపాయల ప్రోత్సాహక బహుమతి 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో వారికి అందజేసి వారిని శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఇదే విధంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఐదు సంవత్సరాలు పాటు మొదటి, రెండవ బహుమతిగా నగదు ప్రోత్సాహకంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.



## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సరికొత్త నిర్ణయం

ఆ గ్రామంలో మద్యం అమ్మితే 50,000 జరిమానా



**మంథనిరూరల్ ప్రభాతవార్త:** 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనది. కన్నాల గ్రామంలో వచ్చే నెల ఒకటో తారీకు నుండి మద్యం అమ్మితే 50,000 జరిమానా కట్టవలసిందిగా శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ గట్టయ్య తీర్మానం చేశారు. ఆ తీర్మానం కాపీని మంథని పోలీస్, ఎక్సైజ్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదె దివ్య సంజీవ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కృష్ణవేణి, చంద్రు పద్మ, కీర్తన, సంపత్, రజిత, అనిల్, శ్రావణ్, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, రమేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు మహేందర్, సురేష్, వంశీ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన అశోక్

**మంథని ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటీలో జెండా వందనాన్ని



పురస్కరించుకొని పట్టణానికి చెందిన దేవల్ల (గుడి) అశోక్ మున్సిపాలిటీ కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి దాదాపుగా వెయ్యి రూపాయల చొప్పున లక్ష రూపాయల పైగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

# ఆధునిక హంగులతో గొల్లపెల్లి యూనియన్ బ్యాంక్ ప్రారంభం

### స్వయం సహాయక సంఘాలకు రూ.4 కోట్ల రుణాల పంపిణీ

**గొల్లపెల్లి, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** గొల్లపెల్లి యూనియన్ బ్యాంక్ శాఖను ఆధునికీకరించి నూతన హంగులతో తీర్చిదిద్దిన అనంతరం పునరుద్ధరించిన శాఖను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు రూ.4 కోట్ల రుణాలకు సంబంధించిన జంబో చెక్‌ను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళా సంఘాలు స్వయం ఉపాధి, చిన్నతరహా వ్యాపారాలు, జీవనోపాధి కార్యకలాపాలను అభివృద్ధి చేసుకోవాలని అధికారులు సూచించారు. గొల్లపెల్లి శాఖ ద్వారా ఇప్పటివరకు రూ.201 కోట్ల మేర వ్యాపారం సాధించినట్లు తెలిపారు. శాఖను ఆధునీకరించడం ద్వారా ఖాతాదారులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. వ్యవసాయం, వ్యాపారం, స్వయం ఉపాధి తదితర అవసరాలకు అర్హత



కలిగిన వారికి రుణ సదుపాయాలు అందిస్తూ స్థానిక ఆర్థిక అభివృద్ధికి బ్యాంకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రఘువరన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజినల్ మేనేజర్ అరుణ సవిత, డీఆర్‌డీఏ ఏపీడీ సునీత, జగిత్యాల జిల్లా ఎల్‌డీఎం రామ్‌కుమార్, స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్‌రెడ్డితో పాటు యూనియన్ బ్యాంక్ వివిధ శాఖల బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు, రుణ లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్ మహమ్మద్ కుటుంబానికి మాజీ మంత్రి ఈశ్వర్ పరామర్శ



**పెగడపల్లి, ప్రభాతవార్త:**మండలంలోని ఐతుపల్లి గ్రామానికి చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు జానీ పాష తండ్రి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎండీ రాజ్ మహమ్మద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావుతో కలిసి ఐతుపల్లిలోని మృతుడి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ మహమ్మద్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాదారపు కరుణాకర్ రావు, కా శెట్టి వీరేశం, గోలి సంజీవరెడ్డి రహీం, కొండయ్య, పలుమార్ విజయ్ యాదవ్, నాగుల రాజశేఖర్ గౌడ్, షేక్ షకీల్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ధర్మపురి, ప్రభాతవార్త:**ధర్మపురి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్ జెండాను ఆవిష్కరించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో తహాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, పోలీస్ స్టేషన్ లో సి ఐ రాం నర్సింహారెడ్డి, ఏ ఎం సి కార్యాలయంలో ఏ ఎం సి చైర్ పర్సన్ చిలుముల లావణ్య జెండా ఆవిష్కరించారు. అలాగే రాజకీయ పార్టీలకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, బిజెపి ఆధ్వర్యంలో పట్టణ శాఖ అధ్యక్షులు గాజు భాస్కర్, టిడిపి ఆధ్వర్యంలో టిడిపి అధ్యక్షులు వుప్పుల రామకృష్ణయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తూ, దేశభక్తికి సంబంధించిన నినాదాలు చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**గొల్లపెల్లి, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన బోనగిరి వెంకటేష్ మాతృమూర్తి రాజవ్వ అనారోగ్యంతో జగిత్యాల లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, కొప్పుల ఈశ్వర్ శనివారం రాజవ్వ కుటుంబ సభ్యుల ను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వెంట స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకాంతచారి జయంతి వేడుకలు

**గొల్లపెల్లి, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**



తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి జయంతి సందర్భంగా గొల్లపెల్లి మండల కేంద్రంలో గాయత్రీమాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌చారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోలుకల రాజగణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో విద్యార్థి దశలోనే శ్రీకాంత్‌చారి తన ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంత్‌చారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బలభక్తుల కిషన్, విశ్వబ్రాహ్మణ యూత్ అధ్యక్షుడు తిప్పర్తి కుమార్, నీలకంఠం, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు భాస్కరాచారి, లక్ష్మణచారి, భూమయ్యాచారి, సత్యనారాయణచారి, వంశీకృష్ణ, నరసింహచారి, నిరంజనాచారి తదితరులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

### ప్రజల సమస్యల పరిష్కారానికి

### మండల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమం

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 17 నుండ్డిన పెగడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రేమ్ సాగర్ తెలిపారు. ప్రజావాణికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, మండలంలోని అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులను స్వీకరిస్తారన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల ద్వారా అక్కడికక్కడే చర్యలు చేపడతామన్నారు. మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పేర్కొన్నారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వెల్గటూర్ ప్రభాత వార్త:**



వెల్గటూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు తాటి పర్తి శైలెందర్ రెడ్డి జాతీయ జెండావిష్కరణ చేశారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు. సర్పంచ్ లు. చైర్మన్ లు. నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో సోమవారం నుండి ప్రజావాణి

**బుగ్గారం ప్రభాతవార్త** బుగ్గారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నుండిప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కార చర్యలు చేపడతారని కావున మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమంలో తెలియజేసి పరిష్కారం పొందవలసిందిగా మండల ప్రజలను కోరుతున్నట్లు ఎంపీడీవో ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెగడపల్లి, ప్రభాతవార్త:**పెగడపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. జాతీయ జెండాలు చేతబట్టి, దేశభక్తి గీతాలు ఆలపిస్తూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బుర్ర రాములు గౌడ్, తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నిజాముద్దీన్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కిరణ్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి నరేష్, పశువైద్యశాలలో పశువైద్యాధికారి హేమలత , స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ ఓరుగంటి రమణారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి, బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, బీజేపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గ్రామాల్లో చిన్నారులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శశి కుమార్ రెడ్డి, ఆర్ ఐ లు శ్రీనివాస్, జమున, సీనియర్ అసిస్టెంట్ అంజనేయులు, జిపిఓలు, తాసిల్దార్, మండల పరిషత్ సిబ్బంది , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా సేవలు

- ❖ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ❖అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం
- ❖మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ప్రజలకు రేషన్ సరుకులను మరింత పారదర్శకంగా, సులభంగా, ఆధునిక సాంకేతికతను వినియోగించి అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం రేషన్ సరుకులు పొందుతున్న లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు భవిష్యత్‌లో అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మండలాలు, నియోజకవర్గాల పరిధిలో అర్హులైన లబ్ధిదారులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్డుల ద్వారా 3,42,57,109 మంది లబ్ధిదారులకు నెలకు 6 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం కార్డు పరిమాణంలో ఉండే మన్నికైన వాటర్‌ప్రూఫ్ పివిసి కార్డులు అని తెలిపారు. కార్డుపై ప్రత్యేక క్యూర్ కోడ్ ఉండటంతో లబ్ధిదారుల వివరాలను సులభంగా గుర్తించడంతో పాటు నకిలీ కార్డులు, డూప్లికేషన్, అక్రమ క్లెయిమ్‌లకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. వితంతువులు ఒంటరి మహిళలు దివ్యాంగులకు పింఛన్లు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అన్ని వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేలా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. పిల్లల ఉన్నత విద్యతోనే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా సరుకులు పొందేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అందులో భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, గ్రామగ్రామాన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి అందించే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తోందన్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాలు అందించడంతో పాటు రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45,290 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్న 2,76,908 కార్డులతో కలిపి జిల్లాలో మొత్తం 3,22,198 రేషన్ కార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ మహిళలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు కుట్టుమిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డీఎస్ఓ నర్సింగరావు, డీఎం సివిల్ సప్లై రజనీకాంత్, పౌరసరఫరాల శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త



జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. అనంతరం పట్టణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నరేంద్ర మోదీ నాయకత్వంలో

## ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్


**భారతీయ జనతా పార్టీ మాజీ శాసనసభ్యులు**

**గుజ్జుల రామకృష్ణ రెడ్డి**

**క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని భారతీయ జనతా పార్టీ మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లిలోని క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన అసంఖ్యాక అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడారు. గత 12 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రతి రంగంలోనూ అద్భుతమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. సమాచారం సాంకేతికత, సెమీకండక్టర్లు, మౌలిక వసతులు, అంతరిక్ష రంగం నుంచి రక్షణ ఉత్పత్తుల తయారీ వరకు భారత్ అపూర్వమైన ఆత్మవిశ్వాసం, సామర్థ్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ముద్ర వంటి కార్యక్రమాల ద్వారా మన యువతను కేవలం ఉద్యోగాలు కోరుకునే వారిగా కాకుండా, ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి మహనీయ విప్లవ వీరుల ధైర్యసాహసాలు, దేశభక్తిని ఆదర్శంగా తీసుకుని యువత దేశ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, ఠాకూర్ రామ్ సింగ్ పాల్గొన్నారు.



### వార్త కరీంనగర్ ఎడిషన్ కార్యాలయంలో

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :





80 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ వార్త (ఎడిషన్ )యూనిట్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి జిల్లా వార్త బ్రాంచి మేనేజర్ గడ్డం రవీందర్ జండావిష్కరణ చేసారు. ఈసందర్బంగా బీ ఎం రవీందర్ స్వీట్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా బ్రాంచ్ మేనేజర్ గడ్డం రవీందర్, తో పాటు సర్కులేషన్ మేనేజర్ రామడుగు శేఖర్, కరీంనగర్ క్రైమ్ రిపోర్టర్ నల్లగొండ సత్తయ్య,సిటీపీ ఇంచార్జ్ చిందం వెంకటేష్, సిబ్బంది జక్కని రమేష్, కొంపెల్లి వేణు, కటకం అంజన్ కుమార్, రొడ్డ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త** పట్టణంలోని 9వ వార్డులో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొందుకూరి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం వేడుకల్లో పాల్గొన్న వారికి మరియు స్థానికులకు తీపి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డులోని పలువురు ప్రముఖులైన ఉదయ్ కుమార్, నందయ్య, చిట్ల గంగాధర్, హనుమాన్ల నరేష్, ఆరె సూరయ్య, లక్ష్మి నరసయ్య, అంజయ్య, బాల్ రాజ్, తొగిటి శ్రీనివాస్, కటకోజుల రాజమౌళి, గౌరయ్య, రాయ మల్లు, బొందుకూరి అనంతలక్ష్మి, చెట్ల జమున గార్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు ప్రజలు, మహిళలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

## 110 ఏళ్ల శతాధిక వృద్ధురాలు అల్లం లచ్చమ్మ కన్నుమూత

### ఐదు తరాలను చూసిన అరుదైన అదృష్టవంతురాలు

### శోకసంద్రంలో ఖమ్మంపల్లి..నేడు ఘనంగా అంత్యక్రియలు

ముత్తారం, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు అల్లం లచ్చమ్మ (110) శనివారం వయోభారంతో కన్ను మూశారు. గత కొంతకాలంగా వయోసహజమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె శనివారం తుదిశ్వాస విడవడంతో గ్రామంలో తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. లచ్చమ్మకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తన జీవితకాలంలో కొడుకు, మనవడు, ముని మనవడుతో పాటు నాల్గవ తరం (తరం) మనవడిని కూడా చూసే అరుదైన అదృష్టాన్ని పొంది, ఏకంగా ఐదు తరాల రూపురేఖలను కళ్లారా తిలకించిన కుటుంబ పెద్దగా ఆమె గుర్తింపు పొంది ప్రత్యేకత చాటుకున్నారు. ఒకే కుటుంబంలో ఐదు తరాల అనుబంధాన్ని నిలిపిన లచ్చమ్మ మృతి పట్ల గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తీవ్ర సంతాపం తెలిపారు. శతాధిక జీవితాన్ని గడిపి కుటుంబానికి మార్గదర్శకంగా నిలిచిన ఆమె జ్ఞాపకాలను ఈ సందర్భంగా పలువురు గుర్తుచేసుకున్నారు. లచ్చమ్మ అంత్యక్రియలను కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, బంధుమిత్రుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# అంబరాన్నంటిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశభక్తి చాటిన విద్యార్థుల ర్యాలీలు



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకులు, భారతమాత వేషధారణలో అలరించారు. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని డప్పు చప్పుళ్ల నడుమ నిర్వహించిన ర్యాలీలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి నినాదాలతో పుర వీధులు మార్మోగాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఔన్నత్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర ప్రభుదాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్, గ్రామ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసా పత్రం, నగదు అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కుమ్మరికుంట గ్రామానికి చెందిన డాక్టర్ చెమన్ సింగ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి స్కూల్ టాపర్ ఠాకూర్ స్నేహ బాయి కి 2016 /రూ,, కొంకటి దర్శిలి కి 2016/ రూపాయల నగదు తో పాటు మెమంటో, 2 సర్టిఫికెట్లు అందించారు. అలాగే సెకండ్ టాపర్ ములుకల సాయి శర్మణ్య కి 2 సర్టిఫికెట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ర్యాకం మహేష్, ఏఎంసి చెర్మన్ ఆవుల లక్ష్మి, సర్పంచ్ సూర ప్రభుదాస్, ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ సింగిరెడ్డి మోహన్ రెడ్డి, గ్రామ పాలక వర్గం, ఉపాధ్యాయులు వారి, చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ కనపరిచిన 10వ తరగతి విద్యార్థులకు బహుమతి ప్రధానం

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెందిన ప్రభుత్వ సెకండరీ స్కూల్ విద్యార్థులకు నాంపల్లి ఫౌండేషన్ చేయూత అందించింది. ఈ మేరకు శనివారం రోజున స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గత సంవత్సరం 10 వ తరగతి స్కూల్ ఫస్ట్ వచ్చిన గుడిపెల్లి ప్రసాద్ వాళ్ళ కుమారుడు మణిక్రాంత్ కు (560/600) వచ్చిన విద్యార్థికి 5000/రూ,, స్కూల్ సెకండ్ వచ్చిన తీగల కనుకయ్య కుమార్తె మధుప్రియ కు (540/600) వచ్చిన విద్యార్థినికి 3000/ రూపాయలు నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ తరుపున గ్రామ సర్పంచ్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు నాంపల్లి సంపత్ వారికి డబ్బులు అందించి, అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లితండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు చేయూతను అందించిన నాంపల్లి ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి కి, సర్పంచ్ కి పిల్లల తల్లితండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉపసర్పంచ్ దావు సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దేశభక్తి, జాతీయ ఐక్యతతో ముందుకు సాగాలి

సోమారపు లావణ్యఅరుణ్

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి ఆదర్శం

వికసిత్ భారత్-2047 సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

దేశం ముందు.. మనం తరువాత అనే భావనతో పనిచేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్యఅరుణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా లావణ్య అరుణ్ మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ ఐక్యత, ప్రజాసేవ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత దిశగా ముందుకు సాగుతోందన్నారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్య సాధనలో యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేరుగు హన్మంత్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, పలువురు పార్టీ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు పోరాటాల్లో ముందుంటాం

టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాత వార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో సంస్థను కాపాడాలి:ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంస్థ పరిరక్షణ కోసం టీబీజీకేఎస్ ఎల్లప్పుడూ పోరాటాల్లో ముందుంటుందని తెలిపారు. సింగరేణి బలోపేతానికి, కార్మికుల సంక్షేమానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. హక్కుల పరిరక్షణకు అండగా....సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం టీబీజీకేఎస్ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించి కార్మిక హక్కుల పరిరక్షణకు మరింత బలం చేకూర్చాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఆర్జీ1 ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, జావేద్ పాషా, చెల్పూరి సతీష్, పోలాడి శ్రీనివాసరావు, మొదుంపల్లి రాజేషం, ఉప్పులేటి తిరుపతి, జనగాం మల్లేష్, అప్సర్ పాషా, మురళీకృష్ణ, పులిపాక శంకర్, రెహమాన్, అడ్డగట్ల గోపి, దిడ్డి లక్ష్మణ్, శ్రావణ్, సునీల్, గడ్డి శ్రీనివాస్, నరేష్ పటేల్, రాజ్‌కుమార్, ప్రసాద్, మధుకర్‌రెడ్డి, మధు, టిప్పు సుల్తాన్, మహేష్, యశ్వంత్‌తో పాటు పెద్ద సంఖ్యలో టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా బండారి కొమురయ్య

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వాయుపుత్ర ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా బండారి కొమురయ్య వైస్ ప్రెసిడెంట్ గా కుంట కార్తిక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆటో యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన కొమురయ్య కార్తీక్ లు మాట్లాడుతూ. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన తాము ఆటో డ్రైవర్ల హక్కులకై పోరాటం చేస్తామని తమ నియామకం కృషి చేసిన ఆటో యూనియన్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ జన్మదిన వేడుకలు

అంతర్గాం, ప్రభాత వార్త :




అంతర్గాం మండలంలోని ఆయా గ్రామాలతో పాటు రామగుండం పట్టణంలో శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పట్టణం లోని మజీద్ టర్నింగ్ సమీపంలో గల సుబోద్ స్కూల్ కరస్పాండెంట్ ఠాగూర్ బల్వాన్ సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఫోటో గల మాస్కు లను ధరించి వినూత్నంగా జీరో పాయింట్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ ప్రధాన కూడలి వద్ద ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాగూర్ అయోధ్య సింగ్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత అయోధ్య సింగ్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత, ప్రజా నాయకుడు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. రామగుండం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యం గా అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్ని వర్గాల ప్రజలకు ఆప్తుడని కొనియాడారు. అనంతరం రామగుండం రైల్వేస్టేషన్ సమీపంలో గల తబితా అనాథ ఆశ్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసిన అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ వీరాభిమాని కాంగ్రెస్ నాయకుడు సంగనవేణి శేఖర్ ఆధ్వర్యంలో కుందనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మక్కాన్ సింగ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అంతర్గాం ప్రధాన కూడలి వద్ద మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేర్వేరు గా జరిగిన కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పూధరి సత్తయ్య గౌడ్, పెండ్యాల మహేష్, గాదె సుధాకర్, కార్పొరేటర్లు ఇసంపల్లి అంజులు, సిరిసెట్టి సతీష్, దారంగుల కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## త్యాగధనుల స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి

ఖని కోర్టుల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

న్యాయమూర్తుల చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం గోదావరిఖని కోర్టు ప్రాంగణాల్లో ఘనంగా నిర్వహించారు. అదనపు జిల్లా న్యాయస్థానంలో పోక్సో కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి కె. స్వప్నరాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిఫ్ కోర్టు సముదాయంలో రెండో అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీనిజ కోహిర్కర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, బలిదానాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, మున్సిఫ్ మేజిస్ట్రేట్ నల్లాల వెంకట సచిన్ రెడ్డి, ఏపీపీ నహీద ఫర్వీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి గుజ్జేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కుడిది వెంకటేష్, సంయుక్త కార్యదర్శి కుమార్ ముచ్చకుర్తి, న్యాయవాదులు గజ్జెల ప్రసన్న, ముక్కెర అంజలి, ఆసంపల్లి రవీందర్, చెలికల పద్మజ, జవ్వాజి శ్రీనివాస్, జాగిరి రాజయ్య, దాట్ల కిరణ్, చిదురాల రమేష్, మార్వాపురి తిలక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్, జూనియర్ న్యాయవాదులు నడిపల్లి కిషన్ రావు, సంజయ్ కుమార్, గొర్రె రమేష్, పెట్టెం శ్రీనివాస్, కోసన శ్రీనివాసరావు, పూర్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు.



# ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి అవసరం

**80వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆర్జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్**

దేశ ప్రగతిలో సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకం

ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం

ఆకట్టుకున్న విద్యార్థుల దేశభక్తి నృత్యాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఏరియా-1లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆర్జీ-1 జీఎం కార్యాలయం ఆవరణలో కాకుండా ఆర్‌సీవోఏ క్లబ్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి జెండా ఆవిష్కరించారు. ఎస్‌అండ్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్చ్‌పాస్ట్‌ను తిలకించి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్‌కుమార్, క్వాలిటీ జీఎం జే.వెంకటరమణ, సీఎంఓఏఐ ప్రతినిధి కోల మల్లేశం, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం డి.లలిత్‌కుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కుల, మత, జాతి భేదాలకు అతీతంగా భారతీయులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ఉద్యోగులంతా సమష్టిగా, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తి సాధించడం ద్వారా దేశ ప్రగతిలో సింగరేణి తనవంతు పాత్ర పోషించాలని ఆకాంక్షి ంచారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్జీ-1 ఏరియాలో వివిధ విభాగాల్లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన తొమ్మిది మందిని జీఎం సన్మానించారు. శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు.ఉత్తమ ఉద్యోగులుగా వేగోలపు శంకరయ్య, రాసమల్ల పోశం, పెద్దెల్లి శంకర్, పెండ్యాల రాయలింగు, ఎం.డి.రజాక్, కాల పరశ రాములు, తుమ్మ రాజేష్, సితావేణి శ్రీనివాస్, దరూరి వేణు ఎంపికయ్యారు. వీరిని జీఎం ప్రత్యేకంగా అభినందించారు.ఉత్తమ ఎస్‌సీడబ్ల్యూఏ ఉద్యోగిగా ఎంపికైన కొట్టే సుధాకర్‌ను కొత్తగూడెంలో జరిగే ప్రధాన వేడుకల్లో సన్మానించనున్నట్లు అధికారులు తెలిపారు.వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ హార్ట్ ఉన్నత పాఠశాల, ఆపిల్ కిడ్స్, సెయింట్ పాల్ ఉన్నత పాఠశాల, శ్రీరామ ఉన్నత పాఠశాల, వివేకానంద పాఠశాల, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, వాసవ్య పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఎస్ఓటు జీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఏరియా ఇంజనీర్ రాజాజీ, ప్రాజెక్టు అధికారులు రమేష్, చిలక శ్రీనివాస్, ఎల్.రమేష్, డీజీఎం వర్క్‌షాప్ జితేందర్‌సింగ్, డీజీఎం ఫారెస్ట్ కర్ణ, ఏరియా భద్రతాధికారి వీరారెడ్డి, డీవైపీఎం వేణు, సీనియర్ పీఓలు శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, గనుల మేనేజర్లు, ఫిట్ కార్యదర్శులు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులకు కొత్త బట్టల పంపిణీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలోని మానసిక దివ్యాంగులకు 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన సుందరి శనివారం కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు సి వి జీవం రావు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సమాజ సేవలో ముందుండాలని కోరారు.



# ఐపీఎఫ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

దేశ సమగ్రత, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

దేశ ప్రజల క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు



**గోదావరిఖని,ప్రభాత వార్త:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపీఎఫ్) పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఎలకలపల్లి గేట్‌లోని ఎన్‌బీడీఎస్ చర్చిలో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐపీఎఫ్ ప్రధాన కార్యదర్శి పి. డిలైట్ నతానియేల్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించగా, అధ్యక్షుడు ఎం. మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం దేశ ప్రజల క్షేమం, శాంతి, ఐక్యత, అభివృద్ధిని కాంక్షి స్తూ పాస్టర్లు, దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేశం శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఐపీఎఫ్ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ సమగ్రత, శాంతి, సౌభ్రాతృత్వాన్ని కాపాడేందుకు ప్రజలంతా బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో ఐపీఎఫ్ ఉపాధ్యక్షుడు కె. దాస్, సంయుక్త కార్యదర్శి జె. ప్రహర్ష, కోశాధికారి ఈ. థామస్ బాబు, కార్యనిర్వాహక సభ్యులు ఎ. రవి వర్మ, టి. ప్రభాకర్, పి. ప్రసన్న కుమార్, ఎన్. ఎఫ్రాయిమ్, సలహాదారులు ఎస్. ఐజయ్య, కె. జెకార్యాతో పాటు ఐపీఎఫ్ సభ్యులు, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

# జిల్లా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ధరూర్ క్యాంపు లోని ఐజేయు జిల్లా యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ఉత్సవాల్లో జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు,బెజ్జంకి సంపూర్ణ చారి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం లభించిందని, స్వాతంత్ర ఫలాలను సామాన్యులకు అందజేయడంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర వహిస్తున్న జర్నలిస్టులు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం శోచనీయమన్నారు.పార్టీలు మారినా నేతలు మారినా ప్రజా ప్రతినిధులు మారినా జర్నలిస్టుల తలరాతలు మాత్రం మారడం లేదన్నారు.రెండేళ్ల క్రితం ఇళ్ల స్థలాల కోసం నెల రోజులపాటు నిరాహార దీక్ష,నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆ సమయంలో అన్ని పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు తమకు సంఘీభావం తెలిపి త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ నెరవేరకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి,టీవీ సూర్యం, జిల్లా యూనియన్ నాయకులు సిరిసిల్ల వేణు, హరికృష్ణ,హైదర్ అలీ,చింత నరేష్,చంద్రశేఖర్, రాజకుమార్,పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్ రెడ్డి,శశిధర్ సీనియర్ పాత్రికేయులు వేణు గోపాల్,మదన్మోహన్, బండ స్వామి,ప్రదీప్,జహీర్,సత్యం,లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి,వంశీ, హనుమంతు పటేల్,శ్రీధర్ రావు,రాజిరెడ్డి,లక్ష్మణ్,మోసిక్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి


**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకం అని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అన్నారు. శనివారం లక్ష్మీ ్మ నగర్ మండల ప్రధాన కార్యదర్శి జక్కన బాలు, భారతీయ జనతా యువ మోర్చా నాయకులు సిలారపు కళ్యాణ్ ఆధ్వర్యంలో 58వ డివిజన్‌లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహనీయుల ధైర్యం, త్యాగం, దేశభక్తి భావాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనేది కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, దేశం కోసం బాధ్యతగా పనిచేయడం, సమాజ అభివృద్ధికి తోడ్పడటం, దేశ ఐక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలలను సాకారం చేసే దిశగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని, అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఉరగొండ అపర్ణ, జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, పరకాల మురళి గౌడ్, శ్రీనివాస్, జనగామ సాగర్, పాకాల నరసింహారెడ్డి, గంగరాజు, చింతం అంజి, సిలారపు ఈశ్వరి, సుప్రియ, సుస్మిత, సృజన, సౌమ్య, భాగ్యలక్ష్మి ్మ, రాజేశ్వరి, కీర్తన, నెత్తెట్ల రాజకుమార్, కనుకయ్య, పల్లె రాణి, నసీమ, హారిక, సాయి, బన్నీ, కీర్తన్, విశ్వ, విజయ్, వంశీ, అభిలాష్, భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, యువత పాల్గొన్నారు.

# జగిత్యాలలో సైబర్ మోసం

**ఈచలాన్ ఏపీకే ఫైల్‌తో 4.15 లక్షలు మాయం**






**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో సైబర్ నేరగాళ్ల విసిరిన వలకు మరో అమాయకుడు బలయ్యాడు. వాట్సాప్‌కు వచ్చిన నకిలీ ఈచలాన్ ఫైల్ వల్ల ఓ వ్యక్తి తన బ్యాంక్ ఖాతాలోని లక్షలాది రూపాయలను కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే, పట్టణంలోని వాణి నగర్‌కు చెందిన అశోక్ అనే బాధితుడి వాట్సాప్‌కు ట్రాఫిక్ ఈచలాన్ పేరిట ఒక సందేశం వచ్చింది.దానితో పాటు ఒక ఎపికె ఫైల్ అందులో జత చేసి ఉండటంతో,అది నిజమైన చలాన్ సమాచారమేమోనని నమ్మి అశోక్ ఆ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేశాడు.అలా ఫైల్ ఓపెన్ చేసిన కొద్ది సేపటికే అతడి ఫోన్ సైబర్ నేరగాళ్ల అదుపులోకి వెళ్ళిపోయింది.అనంతరం ఆయన బ్యాంక్ ఖాతా నుండి విడతల వారీగా ఏకంగా 4 లక్షల 15 వేల నగదు మాయమైంది. ఖాతా నుండి డబ్బులు కట్ అవుతున్నట్లు మొబైల్‌కు వచ్చిన మెసేజ్‌లను చూసి అశోక్ షాక్ కు గురయ్యాడు.తాను మోసపోయానని గ్రహించి వెంటనే పోలీసులను, సైబర్ క్రైమ్ విభాగాన్ని ఆశ్రయించాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో వైద్య సేవలకు గుర్తింపుగామంత్రి అజారుద్దీన్ చేతుల మీదుగాజగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి శనివారం ప్రశంస పత్రం అందుకున్నారు.

## డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త

జగిత్యాల డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.డ్రైవర్లు, వాహన యజమానులు ప్రజలకు అందిస్తున్న రవాణా సేవలు అభినందనీయమని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చైర్ పర్సన్ తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులకు, పట్టణ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్, జంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, వానరసి మల్లవ్వ తిరుమలయ్య, డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఐసీఏఐ కరీంనగర్ బ్రాంచ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త ,



ఐసీఏఐ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ చైర్మన్ సీఏ వనపట్ల శేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. యువత నైపుణ్యాలు, విలువలు, దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐసీఏఐ బ్రాంచ్ కమిటీ సభ్యులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పతకావిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు గజంగి నందయ్య.ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .పాల్గొన్న జగిత్యాల జిల్లా, నియోజకవర్గ ముఖ్య నాయకులు.

## జగిత్యాల పట్టణంలో 5వ వార్డులో ఘనంగా నిత్య జనగణమన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి

జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి

జగిత్యాల బ్యూరో -ప్రభాతవార్త



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**5వ వార్డు కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్య జనగణమన కార్యక్రమాన్నిడాక్టర్ బోగ శ్రావణి ప్రారంభించారు. ప్రతిరోజూ జాతీయ గీతాన్ని ఆలపించడం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ డాక్టర్. బోగ శ్రావణి మాట్లాడుతూ...దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ ఐక్యత, సమగ్రత మరియు అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. నిత్య జనగణమన కార్యక్రమం ద్వారా యువతలో జాతీయ భావాలను పెంపొందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో 49వ వార్డు కౌన్సిలర్ సిరిపురం శ్రీలత-శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## కమల నిలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల నియోజకవర్గ బీజేపీ కార్యాలయం ."కమల నిలయం"..లో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ డాక్టర్. బోగ శ్రావణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్. బోగ శ్రావణి మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యతా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, కౌన్సిలర్లు సిరిపురం శ్రీలత శ్రీనివాస్, గట్టిపెల్లి మానస-జ్ఞానేశ్వర్, నిమ్మల నాగరాజు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నారపాక అశోక్, జిల్లా, మండల, పట్టణ పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 80వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమ లో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,రాములు, రవికుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు, సైదులు ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,శ్రీనివాస్,కరుణాకర్, రాజ్ కుమార్, ,ఎస్.ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మకమైన పోలీసు పథకాలు అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:











కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక పోలీస్ పతకాలకు ఎంపికైన 10 మంది పోలీస్ అధికారులను అభినందించి, పతకాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అందజేశారుపోలీస్ శాఖలో విశేషమైన సేవలు అందించి, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదానం చేసే అత్యంత ప్రతిష్టాత్మకమైన సేవ, ఉత్తమ సేవ పోలీస్ పతకాలకు ఎంపికైన 10 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు పతకాలకు ఎంపికైన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో నిబద్ధతతో, అంకిత భావంతో సేవలందిస్తున్న అధికారులకు ఈ గుర్తింపు లభించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేసే సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుందని అన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం నుంచి కూడా గౌరవం దక్కుతుందని తెలిపారు.ఈ పతకాలు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా మొత్తం పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకువస్తాయని అన్నారు.ఇప్పటికే పతకాలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది తమ సేవలను మరింత మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఉత్తమమైన పోలీసింగ్ అందించాలని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షి ంచారు. పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమ లో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## సువిద్య స్మార్ట్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుమేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, సాంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు, నృత్య ప్రదర్శనల అలంకరణలో ఉన్న చిన్నారులు కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చారు. విద్యార్థులు సమర్పించిన దేశభక్తి ప్రసంగాలు, ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. అనంతరం నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుమేశ్ మాట్లాడుతూ !! "నేటి బాలలే రేపటి పౌరులు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే మనకు ఈ స్వేచ్ఛ లభించింది. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని ఆకాంక్షించారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొనడంతో ఈ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

## శ్రీ చైతన్య టెక్నోలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని తెలంగాణ శ్రీ చైతన్య టెక్నో 2 వ బ్రాంచ్ లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ సారిక జండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పోషకులను ఆకట్టుకున్నాయి..ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సారిక మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల వలన ఈరోజు భారత జాతి స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంది అని దేశ స్వాతంత్రం కోసం అలుపెరగకుండా పోరాటం చేసిన ప్రతి ఒక్కరి త్యాగాలను గుర్తుంచుకోవడమే కాకుండా గౌరవించాలని , దానిని ఈనాటి విద్యార్థులు రేపటి భావితరాలకు ఆదర్శంగా ఉంటూ సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.. ప్రతి విద్యార్థి బాల్యం నుండే క్రమశిక్షణతో కూడిన పద్ధతులను అవలంబించే విధంగా మా పాఠశాల వారిని ప్రేరేపిస్తుందని ఎందుకు సహకరిస్తున్న పాఠశాల పోషకులకు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఎ . జి.ఏం.రాజు, కోఆర్డినేటర్స్, నాగరాజు, మమత, ఐ.పి.ఎల్..ఇంచార్జి కిరణ్ మరియు ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ల జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గత రెండు రోజులు గా నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో విజేతలకు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి లు బహుమతులు అందజేశారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ మైనారిటీ నేత ఎం. డీ. జాఫర్ 72 వ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి హన్మంత్ రెడ్డి,ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం. డీ. వకీల్, టీ ఎన్ జివో జిల్లా అధ్యక్షులు ఎం. నాగేందర్ రెడ్డి, రిటైర్డ్ జిల్లా ఫారెస్ట్ అధికారి పి. అశోక్ రావు, వి. పురుషోత్తం రావు,సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ నాయకులు భాస్కర్ రావు, ఎం. డీ. యాకూబ్, సయ్యద్ యూసుఫ్, ఎం. డీ ఇక్బాల్, దుబ్బేషం, పబ్బా శివనందం కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి



**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..**జగిత్యాల జిల్లా కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తహసిల్ చౌరస్తా, తిన్‌ఖని వద్ద గట్టిపెల్లి జ్ఞానేశ్వర్ వార్డులో ముదిగంటి రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముదిగంటి రవీందర్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ సీనియర్ నాయకులు రాజు , సిపెల్లి రవీందర్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, లింగంపెట్ శ్రీనివాస్, భగవంత రావు, అంకర్ సుధాకర్, చీటీ చంద్రశేఖర్ రావు, లింగాల శ్రీకాంత్ రావు, టకుర్ విద్య సింగ్,తకుర్ కిషోర్ సింగ్, వేముల పోచమల్లూ, ప్రమోద్ , కురుమచలం సతీష్ ,భూమన్న , సునీల్, ఎర్ర శ్రీనివాస్, బిట్టు, భుమన్నా, బషెట్టి ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి, పొరండ్ల బిక్షపతి, సత్తి , సంపంగి రమేష్, లింగంపెట్ నరేష్, సంతోష్ మహేష్, చుక్క అశోక్, మారుతి, గొడిశెల నాగరాజు, మురళి , చిలుక రాజన్న, వేముల సునీల్, ఆర్ఎంపీ శ్రీనివాస్, గుండేటి చంద్రమోళి, శేఖర్ తదితరులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టిఎన్జిఒ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల టిఎన్జిఒ జిల్లా శాఖ కార్యాలయం లో టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టిఎన్జీఓ జిల్లా నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, రాజేందర్, రవి కుమార్, సుగుణాకర్, రాములు, లక్ష్మీనారాయణ, హరి ప్రసాద్, శ్రీనివాస్, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, హన్మంత రెడ్డి, ప్రకాష్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, సతీష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా భార్గవి

గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మానం



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం హిమ్మత్‌రావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి భార్గవికి జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భార్గవిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల అనసూర్య, ఉపసర్పంచ్ పునుగోటి కృష్ణారావు, తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని భార్గవికి అభినందనలు తెలిపారు.

## మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చల్ గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని,వారి పోరాటాల ఫలితంగానే నేడు అందరం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని,దేశ ఐక్యత,సమగ్రతలను కాపాడుతూ భావితరాలకు సముజ్వల భవిష్యత్తును అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి శాబుద్దిన్,మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రావు,డైరెక్టర్లు బోనగిరి నారాయణ,సల్ల నరేష్,క్యాతం రాజిరెడ్డి,చేకుటి శ్రీకాంత్,మిర్యాల అంజలి,జైరాం సురేష్ కుమార్, దాసరి పోచయ్య,గడ్డం గంగారెడ్డి,సూర శ్రీనివాస్, గొల్లపెల్లి రాజన్న,గోలి రమేష్ లతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.వీరితో పాటు మార్కెట్ యార్డ్ అడిదారులు,ట్రేడర్లు,రైస్ మిల్లర్లు,దడువాయిలు,హమాలీలు,చాట,సడెం కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



## పోరండ్ల రెడ్డి సంఘ నూతన భవనంలో అట్టహాసంగా 80వ గణతంత్ర వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలోని నూతన రెడ్డి సంఘ భవనంలో 80వ గణతంత్ర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు,రెడ్డి సంఘం సభ్యులు, యువకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా చిన్నారులు ధరించిన వివిధ రకాల వేషధారణలు,వారి ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని నింపి హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.గ్రామస్థులందరూ కలసికట్టుగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## ఉత్తమ ఎంపీడీవోగా వరలక్ష్మికి రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు

మానకొండూరు, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వడ్లూరి వరలక్ష్మి ్మకి ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక అవార్డును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అవార్డును అందుకోవడం జరిగింది. మానకొండూరు ఎంపీడీవో వడ్లూరి వరలక్ష్మి ్మ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న సేవలకు, అధికారులు, ప్రజల మధ్య సమన్వయం సాధించడంలో చూపిన ప్రతిభకు గాను ఆమెను ఉత్తమ ఎంపీడీవోగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా 80 స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ సిపి గౌస్ అలాం, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి ఎంపీడీవో వరలక్ష్మి ్మ కి అవార్డును అందజేశారు. మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ఆమె పనిచేస్తున్నారని, గ్రామీణాభివృద్ధి, పారిశుద్ధం, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో సమర్థవంతమైన పర్యవేక్షణకు ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ఎంపీడీవోగా వరలక్ష్మి ్మ అవార్డు ఎంపిక పట్ల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఊటూరు సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్ర చారి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేసేందుకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఎంపీడీవో వరలక్ష్మి ్మ పేర్కొన్నారు.

## దేవంపల్లి గురుకుల విద్యార్థులు జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు అనిల్, సిద్ధార్థ, అభినవ్ రింగ్ టెన్నిస్ జాతీయస్థాయికి క్రీడాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ శనివారం తెలిపారు. మానకొండూర్ మండలం దేవంపల్లి గురుకుల పాఠశాల నుండి రింగ్ టెన్నిస్ క్రీడలకు ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థులను ప్రిన్సిపాల్ 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సన్మానం చేపట్టి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, శివప్రసాద్ క్రీడలలో విద్యార్థులకు మంచి శిక్షణను అందిస్తూ గ్రామీణ ప్రాంతాల నుండి జాతీయస్థాయి పోటీలో పాల్గొనే విధంగా కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు. దేవంపల్లి గురుకుల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ జాతీయస్థాయిలో పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ మనోహర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్య,క్రమశిక్షణ

పదో తరగతి విద్యార్థులకు రూ. 10 వేల నగదు అందజేత

పచ్చునూర్ సర్పంచ్ కేశవ్

మానకొండూర్, ప్రభాతవార్త:





తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రవేట్ పాఠశాలలకు పంపవద్దని, ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య, క్రమశిక్షణ లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయికి ఎదిగారని ప్రభుత్వ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పచ్చునూర్ గ్రామ సర్పంచ్ పార్నంది కేశవ్( కిషన్) అన్నారు. శనివారం మానకొండూరు మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామ ప్రభుత్వ హైస్కూల్లో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ పార్నంది కేశవ్ (కిషన్ ) జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కేశవ్ మాట్లాడుతూ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన జంగం అక్షత (మొదట స్థానం రూ. 5వేలు), అంతడుపుల స్నేహ (రెండవ స్థానం రూ. 3 వేలు), బండి శ్రీరామ్ హర్ష (మూడవ స్థానం రూ. 2 వేల) రూపాయలను అందజేస్తూ , విద్యార్థులను ప్రోత్సహించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు నగదును అందజేస్తామని హామీ మేరకు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముడగాని అనిల్ గౌడ్, హెచ్ఎం రాజభాను చంద్రప్రకాష్, వార్డు సభ్యులు వెంకటేష్, సుశీల, నరేష్, సువర్ణ, మల్లేష్,, లక్ష్మి ్మ, పవిత్ర, సతీష్, రవి, చిరంజీవి, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త** భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి మాట్లాడుతూ, మన దేశ అభివృద్ధికి భవన నిర్మాణ కార్మికుల శ్రమే పునాది అని కార్మికులు చెమటోడ్చి నిర్మించే ప్రతి ఇల్లు, ప్రతి పాఠశాల, ప్రతి ఆసుపత్రి, ప్రతి కార్యాలయం దేశ ప్రగతికి ప్రతీక అని అన్నారు. అంకితభావం వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని నిర్మాణ కార్మికులు దేశ అభివృద్ధికి వెన్నెముకలుగా నిలుస్తున్నారని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికులు ఐకమత్యంతో ముందుకుసాగుతూ, సురక్షి తమైన పని విధానాలను పాటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, బైరి శంకర్, వెంగళ రాములు, తన్నీరు విష్ణువర్ధన్, వంగరి భూమయ్య తోపాటు సంఘ సభ్యులు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రంథాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అలుగునూరులో గ్రంథాలయం ఏర్పాటుకు అనువైన స్థలం కోసం శనివారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్థల పరిశీలన చేశారు. పురపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషంతో కలిసి అలుగునూరులో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులు, యువతలో విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అలుగునూరులో గ్రంథాలయ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని త్వరగా ఖరారు చేసి, అనంతరం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి చౌరస్తాతో పాటు మానకొండూరులో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల నాణ్యతను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట తిమ్మాపూర్ మండల తాసిల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి, జీపీవో రేవంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది పెద్ద అశోక్ రెడ్డి, చిన్న అశోక్ రెడ్డి, తొర్తి అరవింద్, అజహర్ తదితరులు ఉన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంథని పట్ట ణంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంఘ భవన కార్యాలయం వద్ద సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకు వచ్చిన మహనీయులను గుర్తు చేశారు. వారు చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశానికి స్వాతంత్రం వచ్చిందని ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాల నడుస్తుందని అన్నారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, గౌరవాధ్యక్షుడు ఎమ్మెస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తోపాటు మున్సిపల్ చైర్మన్ ఓ డ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ముత్తారంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలతో మండలంలోని అన్ని గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ ఎన్. రవికుమార్, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ హరిప్రసాద్, ప్రభుత్వ వైద్య శాలలో వైద్యాధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్లు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అదేవిధంగా కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, ఆధునిక భారత నిర్మాణం కోసం అందరూ కలిసి కట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు, బుక్కులు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.



## రామగిరిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం అధికారులు ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ పర్నాంది సుమన్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ వైనాల రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శైలజ రాణి, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, రత్నాపూర్ రైతు వేదికలో వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై తాడవేనా శ్రీనివాస్, ఎన్ పి డి సి ఎల్ కార్యాలయంలో ఏ ఈ మహేందర్ రెడ్డి, బేగంపేట ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రదీప్ కుమార్ మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కొమురయ్య, ఆధ్వర్యంలో జెండా ఎగరేసి స్వీట్లుపంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రాసర్పంచులు జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అలాగే ఐఎన్టియు సి కార్యాలయంలో ఆర్.జి త్రి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, టీబీజీకేస్ కార్యాలయంలో ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య జాతీయ జెండాలను ఎగురవేయగా కాంగ్రెస్, బిఆర్ఎస్ వివిధ పార్టీల జెండాల గద్దెలపై త్రివర్ణ పతాకాన్ని రెప రెపలాడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రాసర్పంచులు పల్లె ప్రతిమ, రేండ్ల శారదా, చిందం మహేష్, కొండవేన దివ్య, పుల్లెల భాగ్యలక్ష్మి ‍ ్రీ, మంథని చంటి, ఇల్లందుల సంజీవ్, వనం రామ్ చందర్ రావు, కొండ మంజుల, సుంకరి మహేందర్, ముసుకుల నరేందర్ రెడ్డి, రొడ్డ మోనిక, తాండ్ర యమునా, వీర గొని రమాదేవి, కన్నూరి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న ఉత్తమ అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త:





ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిఓగా విధులు నిర్వహిస్తున్న పిట్టల పవన్ కుమార్, ఒడేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్‌లు ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఉత్తమ అధికారులుగా కలెక్టర్ చేతుల మీగుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఎంపిఓ పిట్టల పవన్ కుమార్, ఒడేడు కార్యదర్శి బూర్ల రాజేందర్‌లను ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్‌తోపాటు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## బిఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రామగిరి మండల కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అర్ జీ త్రి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఉప్పమల్ల వంశీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా ఏరియా ఉపాధ్యక్షులు రౌతు రమేష్ పటేల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిజేశారు. అనంతరం మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని స్వాతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాకుండా, దేశం పట్ల ప్రతి పౌరుడికి బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు సాకారం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ అరుకల ప్రసాద్, పాక కృష్ణ, కొయ్యడ సంతోష్ ,జానీ, నవీన్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గాజువేని తిరుపతి, ఓసిపి టు ఫిట్ సెక్రటరీ మర్రి సంతోష్, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ మీనుగు సంతోష్, ఏఎల్పి ఫిట్ కమిటీ సభ్యులు రాయవేని రమేష్, హరీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గొల్లపెల్లి, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గొల్లపెల్లి మండల కేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కుల సంఘాల భవనాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ మజీద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్‌రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీకాంత్, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈవో రాజన్న, వెటర్నరీ ఆసుపత్రిలో రవీందర్, మార్కెట్ కార్యాలయంలో భీమ సంతోష్, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్ల నీరజ సతీష్‌రెడ్డి, గ్రంథాలయంలో నేరెళ్ల లచ్చయ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే ఎంజేపీ గురుకుల పాఠశాలలో సుస్మిత, కేజీబీవీలో పద్మ, ఆదర్శ పాఠశాలలో సుంకరి రవి, అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనపు అనంతలక్ష్మి ‍ ్రీ, హరిప్రియతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. వివిధ కుల సంఘాల భవనాల్లోనూ సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలుచోట్ల స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రపతి పోలీస్ మెడల్ గ్రహీతకు సీపీ గౌష్ ఆలం అభినందనలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :**.రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్‌కు ఎంపికైన కరీంనగర్ కమిషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) పి. వెంకట రమణను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, శనివారం ఘనంగా సన్మానించి అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా



అంకితభావంతో, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించినందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం గర్వకారణమని సీపీ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో సేవలందించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ వెంకట రమణకు కమిషనరేట్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఆర్.జి.త్రీ, ఏపిఏ ఏరియాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

రామగిరి ప్రభాతవార్త





ఎంతోమంది వీరుల బలిదానాలు, త్యాగాల వలన భారతదేశానికి 1947లో స్వాతంత్రం వచ్చిందని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక జి.ఎం.కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలకు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ఏరియా ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది వీరుల త్యాగఫలంతో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే గాక తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పరిశ్రమగా, తెలంగాణకు మణిహారంగా సింగరేణి సంస్థ విరాజిల్లుతుందని, అలాగే మన రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ తగినంత బొగ్గును అందించడమేకాకుండా థర్మల్, సోలార్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తుందని కొనియాడారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పరిసర గ్రామాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంన్నారు. భవిష్యత్తు లక్ష్యాలు, ప్రణాళికలకు అనుగుణంగా వారి వారి స్థాయిలో విధులను సక్రమంగా నిర్వహిస్తూ, సమిష్టిగా సింగరేణి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతతో పని చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తమ వంతు కృషిచేసి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ విధులు నిర్వహించిన సెక్యూరిటీ విభాగం ఉద్యోగులకు పారితోషికం తో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారులు సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు తిరుమల, వెంకట లక్ష్మీ, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్, దూప్ సింగ్, ప్రాజెక్ట్ అధికారులు జె.రాజశేఖర్, జి.శంకర్, కె.జనార్ధన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, తో పాటు ఇతర వివిధ విభాగాల, గనులు, విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, పిట్ సెక్రెటరీలు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యువ న్యాయవాదులు చిర్ర దిలీప్, పడాల సుదర్శన్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలో శనివారం గొల్లపల్లి క్రికెట్ క్లబ్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటడంతో పాటు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. క్రీడల ద్వారా యువతలో స్నేహభావం, ఐక్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దేశభక్తికి ప్రతీకగా నిలిచిన వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ వందే మాతరం గీతాన్ని గౌరవంతో ఉచ్చరిస్తూ దేశభక్తి స్ఫూర్తిని తమ జీవితాల్లో ఆచరిస్తూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ విజయవంతానికి కృషిచేసిన క్రీడాకారులకు, నిర్వాహకులకు గొల్లపల్లి క్రికెట్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## రామగిరిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం అధికారులు ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ పర్నాంది సుమన్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ వైనాల రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శైలజ రాణి, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, రత్నాపూర్ రైతు వేదికలో వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై తాడవేనా శ్రీనివాస్, ఎన్ పి డి సి ఎల్ కార్యాలయంలో ఏ ఈ మహేందర్ రెడ్డి, బేగంపేట ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రదీప్ కుమార్ మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కొమురయ్య, ఆధ్వర్యంలో జెండా ఎగరేసి స్వీట్లుపంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రాసర్పంచులు జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అలాగే ఐఎన్టియు సి కార్యాలయంలో ఆర్.జి త్రి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, టీబీజీకేస్ కార్యాలయంలో ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య జాతీయ జెండాలను ఎగురవేయగా కాంగ్రెస్, బిఆర్ఎస్ వివిధ పార్టీల జెండాల గద్దెలపై త్రివర్ణ పతాకాన్ని రెప రెపలాడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రాసర్పంచులు పల్లె ప్రతిమ, రేండ్ల శారదా, చిందం మహేష్, కొండవేన దివ్య, పుల్లెల భాగ్యలక్ష్మి ౖ, మంథని చంటి, ఇల్లందుల సంజీవ్, వనం రామ్ చందర్ రావు, కొండ మంజుల, సుంకరి మహేందర్, ముసుకుల నరేందర్ రెడ్డి, రోడ్డ మోనిక, తాండ్ర యమునా, వీర గొని రమాదేవి, కన్నూరి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న ఉత్తమ అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త:





ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిఓగా విధులు నిర్వహిస్తున్న పిట్టల పవన్ కుమార్, ఓడేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్‌లు ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఉత్తమ అధికారులుగా కలెక్టర్ చేతుల మీగుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఎంపిఓ పిట్టల పవన్ కుమార్, ఓడేడు కార్యదర్శి బూర్ల రాజేందర్‌లను ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్‌తోపాటు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## బిఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రామగిరి మండల కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అర్ జీ త్రి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఉష్కమల్ల వంశీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా ఏరియా ఉపాధ్యక్షులు రౌతు రమేష్ పటేల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిజేశారు. అనంతరం మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని స్వాతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాకుండా, దేశం పట్ల ప్రతి పౌరుడికి బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు సాకారం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ అరుకల ప్రసాద్, పాక కృష్ణ, కొయ్యడ సంతోష్ ,జానీ,నవీన్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గాజువేని తిరుపతి, ఓసిపి టు ఫిట్ సెక్రటరీ మర్రి సంతోష్, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ మీనుగు సంతోష్,ఏఎల్పి ఫిట్ కమిటీ సభ్యులు రాయవేని రమేష్,హరీష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గొల్లపెల్లి, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గొల్లపెల్లి మండల కేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కుల సంఘాల భవనాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ మజీద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్‌రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీకాంత్, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈవో రాజన్న, వెటర్నరీ ఆసుపత్రిలో రవీందర్, మార్కెట్ కార్యాలయంలో భీమ సంతోష్, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్ల నీరజ సతీష్‌రెడ్డి, గ్రంథాలయంలో నేరెళ్ల లచ్చయ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే ఎంజేపీ గురుకుల పాఠశాలలో సుస్మిత, కేజీబీవీలో పద్మ, ఆదర్శ పాఠశాలలో సుంకరి రవి, అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనపు అనంతలక్ష్మి ౖ, హరిప్రియతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. వివిధ కుల సంఘాల భవనాల్లోనూ సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలుచోట్ల స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రపతి పోలీస్ మెడల్ గ్రహీతకు సీపీ గౌష్ ఆలం అభినందనలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :.**రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్‌కు ఎంపికైన కరీంనగర్ కమిషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) పి. వెంకట రమణను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, శనివారం ఘనంగా సన్మానించి అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా అంకితభావంతో, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించినందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం గర్వకారణమని సీపీ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో సేవలందించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ వెంకట రమణకు కమిషనరేట్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :







కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారంనాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే, కమిషనరేట్ పరిపాలనా కార్యాలయం (సిపిఓ) వద్ద అడిషనల్ డి.సి.పి. (పరిపాలన) పి.వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ పతాకాలను ఎగురవేసిన అనంతరం పోలీస్ కమిషనర్, అడిషనల్ డి.సి.పి. లు గౌరవ వందనాలు స్వీకరించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌లోని పోలీసు ఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఓ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లోని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ ఉపప్రాంత కార్యాలయం ఆధ్వర్యంలో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎస్ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది దేశ స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గోవర్ధన శ్రీనివాసరావు, కొమ్మినేని సుధాకర్, గణాంక శాఖ అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, అంకిత్ రస్తోగి, మెహతాబ్ అ్నల, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా పసుల సుధాకర్

**చందుర్తి: ప్రభాతవార్త**

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని నియమించారు.ఎన్గల్ గ్రామ ఎమ్మార్పీఎస్ శాఖ అధ్యక్షుడిగా పసుల సుధాకర్ నియామకమయ్యారు. ఉపాధ్యక్షులుగా కటుకూరి సంపత్, గసికంటి లక్ష్మీరాజం,ఎదురుగట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గసికంటి సంతోష్, కార్యదర్శులుగా పసుల లింగయ్య, గసికంటి లక్ష్మీరాజం, కటుకూరి రవి, సంయుక్త కార్యదర్శులుగా గొర్రె ఎల్లయ్య, రాజయ్య, గసికంటి శంకరయ్య, ప్రచార కార్యదర్శులుగా గసికంటి పెద్ద లక్ష్మీరాజం, గొర్రె సంతోష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులుగా పసుల రామయ్య, కటుకూరి దేవనంద్,పసుల సంతోష్, ఆనందం, సిరిసిల్ల ఆశయ్య,సిరిసిల్ల చంద్రయ్య, కటుకూరి లక్ష్మీరాజంలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు



పసుల సుధాకర్ మాట్లాడుతూ ఎన్గల్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మందకృష్ణ మాదిగతో పాటు జిల్లా. మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని మాదిగల సంక్షేమానికి, ఎమ్మార్పీఎస్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ పోరాటాలు కొనసాగిస్తా మన్నారు.నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తూ గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ప్రభుత్వ బడి బలోపేతానికి కృషి

### ప్రైవేటు గా ఇద్దరు విద్యా వాలంటీర్లు నియామకం
### హామీ నెరవేర్చిన సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్

**బోయిన్ పల్లి ప్రభాత వార్త**

విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు 50,000 రూపాయలు అందించిన సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ తన ఔన్నత్యాన్ని చాటుకున్న ఆశా కార్యకర్త 10,000 అందజేశారు. బోయినపల్లి మండల స్తంభంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో 5 తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య కూడా చాలా తక్కువ గా ఉంది, ఈ విషయం తెలుసుకున్న బొంగాని అశోక్ గౌడ్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలతో మమేకమై మీ పిల్లలను ప్రైవేటు బడికి పంపకుండా మన ప్రభుత బడికి పంపించండి అదనంగా ఇద్దరు ప్రైవేటు విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో తిరిగి తల్లితండ్రుల కు అవగాహన కలిగించి విద్యార్థుల సంఖ్య పెంచడం తో పాటు ఇద్దరు ప్రైవేటు విద్యా వాలంటీర్లను నియమించడం , వారికి గౌరవ వేతనం కోసం 50,000 రూపాయలు తల్లితండ్రుల కమిటీ సభ్యులకు అందించారు .



గ్రామ పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు గా 10,000 రూపాయలు అందించిన ఎర్ర చంద్రకళ (ఆశా వర్కర్) కి గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పాఠశాల సుందరీకరణ లో బాగంగా పాఠశాల తరగతి గదులకు పెయింటింగ్ వేయించడం జరిగిందన్నారు. పాఠశాల లో సౌకర్యాలు మెరుగు పరచడానికి ఎల్లవేళలా మా పాలకవర్గం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, మాజీ మంపిటిసి అక్కనపల్లి ఉపేందర్ వార్డు సభ్యులు ప్రీ ప్రైమరీ , ప్రైమరి మరియు హైస్కూల్ ఉపాధ్యాయ బృందం వివిధ సంఘాల నాయకులు, గ్రామ యువకులు, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి

### కోరెం సింగిల్ విండో చైర్మన్ గా నియామకం అయిన వన్నెల మమత రమణారెడ్డి కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**బోయిన్ పల్లి ప్రభాత వార్త**



కోరెం సింగిల్ విండో చైర్మన్ గా వన్నెల మమత రమణారెడ్డి, డైరెక్టర్ లు పదవి బాధ్యతలు చేపట్టి శనివారంచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏ ఎం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్,సర్పంచ్ లు జంగం అంజయ్య,ఉపసర్పంచ్ లు కందుల గంగారెడ్డి,గుడిసెల తిరుపతి,నాయకులు నాగుల వంశీ,కొలుపుల ప్రవీణ్, గంగాధర లక్ష్మణ్, మడ్లపల్లి గంగయ్య,అమ్మిగల్ల గోపాల్,సత్య నారాయణ రెడ్డి,ఎండి బాబు,మంద వెంకటేష్,శేఖర్ రెడ్డి,కరుణాకర్ ,నేరెళ్ళ అంజయ్యా,లు ఉన్నారు.

## గొర్రెనా..కొండ గొర్రెనా..?

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని ధర్మారం గ్రామంలో గొరెను దొంగలించి, కొండ గొర్రె అని విక్రయించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మందాలో నుండి గొర్రెను ఎవరికీ తెలియకుండా తీసుకువెళ్లి గ్రామంలో ఓ వ్యక్తి విక్రయించినట్లు తెలిసింది. అయితే అనుమానం వచ్చిన గొర్రెల కాపారి పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు సమాచారం. ఏది ఏమైనా సదరు వ్యక్తి మందాలో దొంగతనం చేసి గొర్రెను విక్రయించడా, లేక కొండ గొర్రెను విక్రయించడా అనేది తెలియాల్సి ఉంది.

## మూలవాగు పై రోడ్డుకు మరమ్మతులు

### బావుసాయిపేట వెంకటరావుపేట గ్రామాలకు రాకపోకల పునరుద్ధరణ

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



కొనరో పేట మండలం బావుసాయిపేట వెంకట్రావుపేట గ్రామాల మధ్య ఉన్న మూలవాగుపై రోడ్డుకు మరమ్మతులు చేపట్టినట్లు సర్పంచ్ షేక్ యాస్మిన్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు రెండు గ్రామాల మధ్య ఉన్న మూలవాగుపై రోడ్డు కుట్టుకుపోగా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో స్పందించిన సర్పంచ్ యాస్మిన్ మూలవాగుపై మట్టి రోడ్డు వేయించి రాకపోకలకు పునరుద్ధరణ కల్పించారు. మట్టి రోడ్డును కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా పనులను పరిశీలించారు. మూలవాగుపై మట్టి రోడ్డు వేయించిన సర్పంచ్ యాస్మిన్ ను రెండు గ్రామాల ప్రజలు అభినందించారు.

## మల్లాపూర్ లో పలు కాలనీలలో అధ్వానంగా పారిశుద్ధం

### పట్టించుకోని ప్రజా ప్రతినిధులు,అధికారులు

**బోయిన్ పల్లి ప్రభాత వార్త**



బోయిన్ పల్లి మండలం లో మల్లాపూర్ గ్రామంలో పారిశుద్ధం పలు కాలనీలలో అధ్వానంగా తయారై తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు నిరక్ష ్యల్లి వీడి త్వరితగతిన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్

**చందుర్తి,ప్రభాతవార్త:**



చందుర్తి మండల కేంద్రంలో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వేములవాడ శాసనసభ్యులు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చందుర్తి మండల ప్రజలకు. వేములవాడ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరులను స్మరించాలని అన్నారు. నాటి పోరాట యోధుల ఫలితమే నేడు స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పులి సత్యం గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ మాజీ జెడ్పీటీసీలు నాగం కుమార్. పొద్దు పొడుపు లింగారెడ్డి నాయకులు బాణాల రవీందర్ రెడ్డి. చింతపంంటి రామస్వామి. సంతపురి బాలు. దారం చంద్రం. పొంచెట్టి శంకర్. త్రిబువన్. రవీందర్ రావు,ఏగోళపు శ్రీనివాస్, ప్రసాద్, దేవ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రణయ్ కుమార్

**చందుర్తి: ప్రభాతవార్త**



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పసుల ప్రణయ్ కుమార్ ను నియమిస్తూ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ ప్రకటన విడుదల చేశారు. ప్రణయ్ కుమార్ యువజన కాంగ్రెస్ లో కీలకంగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయగా ప్రణయ్ కుమార్ సేవలను గుర్తించి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ప్రణయ్ మాట్లాడుతూ వేములవాడ శాసనసభ్యులు. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సహకారంతో గ్రామంలో పార్టీ బలోపేతంతో పాటు ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా. మండల. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బోయిన్ పల్లి మండలం లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బోయిన్ పల్లి ప్రభాత వార్త**



బోయిన్ పల్లి మండలం లోని మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం,మండల రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ ,వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో, వివిధ గ్రామపంచాయతీ పాలకవర్గాల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ తో పాటు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్, బి. ఆర్. ఎస్ బిజెపి ఇతర పార్టీలు యువజన సంఘాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జెండా ఎగురవేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది పోరాట యోధుల యొక్క త్యాగ ఫలితంతో స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల్లోనే ఉంటా.. ప్రజలతోనే ఉంటా..

### నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్న ప్రణవ్ జన్మదిన వేడుకలు.. అన్నదానాలు.. రక్తదానాలు.. పండ్ల పంపిణీలు.. అడుగడుగున నీరజనాలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**





రాజకీయాలలో గెలుపు, ఓటములు రెండు సమానమే.. తల్లిదండ్రులు జన్మనిచ్చారు..గురువులు విద్యాబుద్దులు నేర్పారు..జనం కోసం సేవచేయ్యాలని వచ్చా..ప్రజల్లోనే ఉంటా.. ప్రజలతోనే ఉంటా.. అంటూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు శనివారం తన 38వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జమ్మికుంట గాంధీచౌక్ వద్ద అన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పవిత్ర పర్వదినాన భగవంతుడు నాకు జన్మనివ్వడం.. ఈ మహోత్తర పర్వదినం నాడు పంద్రాగస్టు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలతో కలిసి జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ప్రణవ్‌బాబు వెల్లడించారు. పంద్రాగస్టు సందర్భంగా మొదట హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ప్రణవ్‌బాబు ఎగురవేసారు. అనంతరం నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల నుండి ఆశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోరిక మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర అయోధ్యగా పిలువబడుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.జమ్మికుంట పట్టణ గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు దేశిని కోటి, సాయిని రవి, సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, మొలుగూరి సదయ్య, గూడెపు సారంగపాణిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన భారీ కేకును ప్రణవ్ చేతులమీదుగా కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 2లక్షల రూపాయల రుణమాఫీ రైతులకు చేసి, వారి కన్నీళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం తుడవడం జరిగిందని, నాకు ఆనందంగా ఉందని ప్రణవ్ అన్నారు. ఇది రైతుల ప్రభుత్వమని, ఇక రానున్న కాలంలో యదాది పొడుగున ప్రతినిత్యం వ్యవసాయాన్ని పండుగ దినంగా జరుపుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో దేశ స్వాతంత్ర్యం కోసం ముందు నిలిచి పోరాడింది కాంగ్రెస్ పార్టీ శ్రేణులేనని, నేడు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సబ్బండ వర్గాల ప్రజల కోసం, ఈరోజు పంద్రాగస్టు పర్వదినాన దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక కోటి 6లక్షల కుటుంబాలకు రేషన్ బియ్యం స్మార్ట్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించడం ఈ పథకం ద్వారా మూడు కోట్ల పైచిలుకు మంది లబ్దిదారులకు మేలు జరగడం వ్యయ ప్రయాసాలకు ఓర్చి సన్నబియ్యంలాంటి సంక్షేమ పథకాలు రూపొందించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనతికాలంలోనే రాష్ట్ర ప్రజలతో పాటు, దేశ ప్రజల మన్నలను పొందిందని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు అభివృద్ది పనులకు గానీ, ఏ ఆపదలో ఉన్నగానీ, వారికి అండగా ఉంటానని, ఇలా జీవితకాలం నియోజకవర్గ ప్రజలతోనే వారి అడుగు జాడల్లోనే ముందుకు సాగుతానని ప్రణవ్‌బాబు జన్మదినం సందర్భంగా తెల్పిచెప్పారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ యేడు ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల కంటే రెట్టింపు ఉత్సాహంతో తమ అధినేత ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జరుపుకోవడం చర్చనీయాంశంగా మారింది.తన జన్మదినం సందర్భంగా స్వయంగా మహాఅన్నదాన కార్యక్రమాలలో పేదలకు తన చేతుల మీదుగా అన్నదానం చేసారు. జమ్మికుంట, హుజురాబాద్‌లో పలుచోట్ల ఏర్పాటు



చేసిన రక్తదానం శిబిరానికి సుమారు రెండు వందల మంది తరలివచ్చి రక్తదానం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ప్రణవ్ అభినందించారు. సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ సంస్థకు అప్పగించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆయన చేత వందలాది కేకులు కట్ చేసి శాలువాలు కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగిల్‌విండో చైర్మన్ సుగుణాకర్‌రెడ్డి, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, సుంకరి రమేష్, పెద్ది కుమార్, వీరమనేని పర్శురాంరావు, కొల్లూరి కిరణ్, తోట స్వప్న, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, కొత్తూరి ఇంద్రసేనా, ఖాజీపేట శ్రీనివాస్, కొలిపాక శంకర్, తోట రాజేంద్రప్రసాద్, ఇంగిలే రామారావు, పూదరి శివ, పూదరి రేణుక, పుల్లూరి సదానందం, మొలుగూరి సదయ్య, తౌటం రవీందర్, పుల్లూరి శ్రీనివాసరావు, బాల్సాని రమేష్, సొల్లు బాబు, బుడిగే శ్రీకాంత్, అన్నం ప్రవీణ్, ఎక్కటి సంజీవ్‌రెడ్డి, యండి సలీం, మహ్మద్ సజ్జు, పుల్ల రాధ, పిడుగు భాగ్య, పుష్పలత, లావణ్య, సుశీల, స్వరూప, ఖరీమ, పర్లపల్లి నాగరాజు, శ్రీపతి నరేష్, పాతకాల అనిల్, పొనగంటి రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్‌లతో పాటు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

## నేడు ఆశీరెడ్డిపల్లెలో గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ

### హాజరు కానున్న ప్రభుత్వ విప్ ఆది

**చందుర్తి ,ఆగస్టు 15 ,ప్రభాతవార్త :**



చందుర్తి మండలం ఆశీరెడ్డిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనానికి ఆదివారం ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే భూమి పూజ చేస్తున్నట్లు గ్రామ సర్పంచి బొజ్జ మల్లేశం తెలిపారు. ఉదయం 8 గంటల 30 నిమిషాలకు ప్రభుత్వ విప్ చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం ఉంటుందని సర్పంచి మల్లేశం తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ పిలుపు నిచ్చారు.

## జమ్మికుంట మున్సిపాలిటీలలో ఉద్యోగులకు సేవా పథకాలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి రాజిరెడ్డి, జమ్మికుంట మున్సిపాలిటీలో ఆర్ఐ వంతడుపుల భాస్కర్, జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న సంపత్ రెడ్డిలకు ఉత్తమ ఉద్యోగి సేవా పథకం రాగా, శనివారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర మంత్రి వడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలంల సమక్షంలో మంత్రి చేతుల మీదుగా రాజిరెడ్డి, భాస్కర్, సంపత్‌రెడ్డిలకు ప్రశంస పత్రాలను అందుకున్నారు. వీరికి సేవా పథకం రావడం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థల అధిపతులు అభినందనలు తెలిపారు.

## శుభోదయ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సరస్వతీ, శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు,మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశం కోసం అమరులు చేసిన త్యాగాలను కొనియాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలలో పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### తరగతి గదుల నిర్మాణానికి సహకరించిన కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ మోర లక్ష్మీరాజం

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపెల్లి ఆనందం లు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోర లక్ష్మీరాజం మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత గ్రామంలో అతిపెద్ద సమస్య అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణం.ఈ అసంపూర్తిగా ఉన్నా భవనంతో విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడింది.ఈ విషయం పై స్థానిక నాయకుల సహకారంతో ఎమ్మెల్యే కేటీఆర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లగానే వెంటనే నిధులను మంజూరు చేసి,అదనపు తరగతి గదుల నిర్మాణానికి కేటీఆర్ కృషి చేశారని



పేర్కొన్నారు.కేటీఆర్ కృషితో భవనం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దీనికి సహకారం అందించిన ఎమ్మెల్యే కేటీఆర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,స్థానిక నాయకులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని,విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మరాజం, ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి,వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ నాయకులు కందుకూరి రామగౌడ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై ఉరి వేసుకుని ఆత్మహత్య

**చొప్పదండి,ప్రభాతవార్త:**

చొప్పదండి మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన చీకట్ల మహేష్ (37) శనివారం ఉదయం ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి



తెలిపారు. మృతుడు మహేష్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి సోదరుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.

## చికిత్స పొందుతూ భూమయ్య మృతి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని వంతడుపుల గ్రామానికి చెందిన చింతకింది భూమయ్య (59) చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు.జీవితంపై విరక్తి చెంది శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కుమారుడు నరసయ్య వెంటనే ఆయనను సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.మృతుడి కుమారుడు చింతకింది నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాతవార్త:



కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాలు రెపరెపలాడాయి. మండలం అంతా దేశభక్తి నినాదాలతో మార్మోగింది. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాబు, పోలీస్ స్టేషన్‌లో సీఐ నవీన్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీధర్ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాలాపన చేశారు. తహశీల్దార్ సురేష్ 80వ స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరిస్తూ మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సర్పంచులు జెండాను ఎగరవేసి, అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు దేశభక్తిని నూరిపోశారు. విద్యార్థు లు దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకు న్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బాబు మాట్లాడుతూ, "80 సంవత్సరాల స్వాతంత్ర్య ప్రస్థానం లో మన దేశం ఎన్నో రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించింది. నేడు గ్రామాల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరు, ఆరోగ్యం, విద్య వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కనిపిస్తోంది. మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకా లు ప్రతి పేదవాడి ఇంటికీ చేరుతున్నాయి. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలంటే మనం అందరం కలిసి కట్టుగా పని చేయాలి. యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి. మన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐలు దిలీప్, మధు, ఆర్ఐలు, సర్పంచ్ లు పబ్బు సతీష్, బండి వనజ కళాధర్, కార్యదర్శులు స్వప్న రెడ్డి, జ్యోతి, శ్రీనివాస్, సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పర్వాన్ని ఘనంగా జరుపుకున్నారు.



## కరాటే ఛాంపియన్ డాక్టర్ సుంకరి యాదయ్యకు ఘన సన్మానం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన హన్సి గ్రాండ్ మాస్టర్ ఇండియా లెజెండరీ కరాటే ఛాంపియన్ డాక్టర్ సుంకరి యాదయ్యను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో డాక్టర్ సుంకరి యాదయ్యను శాలువాతో సత్కరించి, ఘనంగా అభినందించారు. కరాటే రంగంలో ఆయన అందిస్తున్న సేవలను, సాధించిన విజయాలను గుర్తించి ఈ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుంకరి యాదయ్య మాట్లాడుతూ తనను సన్మానించిన మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. యువత క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ వైపు దృష్టి సారించి దేశానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ బాబు జన్మదినాన్ని సేవా దినంగా జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

### 70 మంది యువకులు రక్తదానం, 500 మంది భాగస్వామ్యం

కమలాపూర్: ప్రభాతవార్త,



హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ప్రారంభించి తొలి రక్తదాతగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ "ప్రణవ్ బాబు యువతకు ఆదర్శం. ఆయన జన్మదినాన్ని రక్తదానం లాంటి గొప్ప సేవతో జరుపుకోవడం అభినందనీయం" అని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 70 మంది యూత్ కాంగ్రెస్ సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా విలువలు చాటుకున్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ పార్టీ నాయకులు పూలమాలలతో సత్కరించి అభినందించారు. అనంతరం కమలాపూర్ బస్టాండ్ వద్ద ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రణవ్ బాబు చేతుల మీదుగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రణవ్ బాబు నాయకత్వంలో హుజూరాబాద్ నియోజకవర్గం లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ఆయన ఆశయాల ను ముందుకు తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.



## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



మక్కల కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రత్యేక చొరవ చూపి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ను శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వావిలాల గ్రామానికి చెందిన రైతులు పొన్నం తిరుపతి గౌడ్, రావమల్ల శివ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటం ఉన్న గడియారాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతు పొన్నం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ సౌకర్యాన్ని అందిపుచ్చుకొనిమక్కల కొనుగోలు సమయంలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మార్కెట్ చైర్‌పర్సన్ కృషి చేశారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. రైతుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ ఇదే విధంగా చొరవ చూపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు తనను సన్మానించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కు పంట ఉత్పత్తులను తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు కొనసాగిస్తామని చైర్ పర్సన్ స్వప్న సదానందం హామీ ఇచ్చారు.

## ఉత్తమ పర్యవేక్షకుడిగా కమలాపూర్ ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కరణ్ సింగ్

### 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డు ప్రదానం

కమలాపూర్: ప్రభాతవార్త.

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని వివిధ శాఖల్లో విశేష సేవలందించిన అధికారులు, సిబ్బందికి జిల్లా యంత్రాంగం సన్మానించింది. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఉత్తమ పర్యవేక్షకుడిగా కమలాపూర్ మండల ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కరణ్ సింగ్ అవార్డుకు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ రవి చేతుల మీదుగా కరణ్ సింగ్ ఈ ఉత్తమ పర్యవేక్షకుడి అవార్డును అందుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మండల కార్యాలయ నిర్వహణ, రికార్డుల నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల స్థాయిలోనూ కరణ్ సింగ్‌ను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా అభినందించారు. ఎంపీడీఓ బాబు, ఎంపీఓ చేతన్ రెడ్డి, ఏపీఓ రమేష్ తో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ బాబు మాట్లాడుతూ "కరణ్ సింగ్ కార్యాలయంలో ప్రతి పనిని చాలా చక్కగా, సకాలంలో పూర్తి చేస్తారు. పై అధికారుల ఆదేశాలను అమలు చేయడంలో, సిబ్బందిని సమన్వయం చేయడంలో ఆయన పాత్ర ఎంతో ఉంది. ఇటువంటి అవార్డు రావడం కమలాపూర్ మండలానికి గర్వకారణం" అని పేర్కొన్నారు. అవార్డు అందుకున్న అనంతరం కరణ్ సింగ్ మాట్లాడుతూ "ఈ గుర్తింపు నా ఒక్కడిదే కాదు. మండల కార్యాలయంలోని మొత్తం సిబ్బంది సహకారం, అధికారుల మార్గదర్శనం వల్లే ఇది సాధ్యమైంది. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా సేవలో ముందుంటాను" అని తెలిపారు.



## ప్రశంసా పత్రం అందుకున్న తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండల తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ శనివారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలకు నాకు జిల్లా కేంద్రంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నుండి ప్రశంసా పత్రం స్వీకరించడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. తహశీల్దార్ ప్రశంసా పత్రం తీసుకోవడం పట్ల మండల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బాలికల పాఠశాలలో విద్యార్థినికి బంగారు పతకం బహుకరణ

**జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సతీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదో తరగతి చదివి మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి ఉత్తమ మార్కులు పొందిన దొంతుల మహాలక్ష్మి ్మని చెల్పూర్ గ్రామానికి చెందిన కరీంనగర్ ఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఆమెకు గోల్డ్ మెడల్‌తో పాటు రూ.5,000 నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు పేద విద్యార్థు లకు అండగా నిలిచేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. చదువు ఒక్కటే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన సాధనం" అని విద్యార్థులకు సూచించారు. ఇటీవల పాఠశాలకు చెందిన విద్యార్థిని మేఘవర్షిని రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీల్లో పతకం సాధించినందుకు పాఠశాల పీడీ శ్రీలత మేడం ఆమెను అభినందిస్తూ స్పోర్ట్స్ డ్రెస్‌ను బహుకరించారు. అనంతరం పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సిరిమల్లె శ్యాంసుందర్ పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన దొంతుల మహాలక్ష్మి ్మ, రాంచరణ్‌లకు చెరో రూ.2,500 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. తదుపరి పాఠశాల అభివృద్ధికి,



విద్యార్థుల ప్రగతికి విశేషంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని రేవిళి ఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యా, క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఫౌండేషన్ ప్రతినిధులు దుస్సా జనార్ధన్ (మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు), గట్ల విజయపాలరెడ్డి, రొండ్ల భాస్కర్ రెడ్డి (మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్), రాజమోళి (సీనియర్ అడ్వకేట్), చంద్రమోహన్ (సీనియర్ అడ్వకేట్), రామిరెడ్డి, జ్యోతి సురేంద్రనాథ్, రిటైర్డ్ ఎం. ఈ.వో దామెర సుధాకర్ పలువురు న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతృత్వంతో రెండు తరగతి గదుల షెడ్డు నిర్మాణం

మాదన్నపేట ప్రాథమిక పాఠశాలలో గదుల ప్రారంభం

**కమలాపూర్, ప్రభాతవార్త:**



కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందన్న విషయం తెలిసిన వెంటనే స్థానిక వ్యాపారవేత్త గంగు ప్రభాకర్ రావు వెంటనే స్పందించారు. పేద పిల్లల చదువుల కోసం తన వంతు సహాయం అందించాలనే గొప్ప ఉద్దేశంతో ఆయన సుమారు రెండు లక్షల రూపాయల విలువతో రెండు గదుల షెడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చారు. నెల రోజుల్లోనే నిర్మాణ పనులను పూర్తి చేసి, శనివారం ఆ రెండు గదుల షెడ్డును దాత గంగు ప్రభాకర్ రావు, బుర్ర సుధాకర్ కలిసి ప్రారంభించారు. పిల్లలు వర్షం, ఎండలకు ఇబ్బంది పడకుండా సౌకర్యంగా చదువుకునేందుకు ఈ షెడ్డు ఎంతో ఉపయోగపడు తుందని దాతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు బండి వసంత, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎగ్గడి రజిత పాల్గొన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాంబాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకన్న, వేణిశెట్టి బుచ్చిరాజలింగం, వేణిశెట్టి గౌరీ శంకర్, మాజీ సర్పంచులు, మాజీ మండల పరిషత్ సభ్యుడు రమేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు దాత గంగు ప్రభాకర్ రావు సేవా గుణాన్ని అభినందించారు. "ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూడకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసిన దాతలను గ్రామం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది" అని కొనియాడారు. ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపి దేశభక్తి గీతాలు పాడారు.

## సత్యసాయి సాధన మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా జన్మదిన వేడుకలు

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంట మండలంలోని సత్యసాయి సాధన మానసిక వికలాంగుల పాఠశాలలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేల్పుల ప్రశాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి, వారితో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేల్పుల ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ ప్రణవ్ బాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో నిరంతరం ముందుండే ప్రణవ్ బాబు హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజలు తమ సమస్యలను తీసుకుని ప్రణవ్ బాబును ఆశ్రయిస్తే, సమస్య ఏదైనా పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేసే మనసున్న నాయకుడని ప్రశంసించారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాలు, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయాలనే మంచి మనసుతో



ప్రణవ్ బాబు ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి స్పందించే నాయకత్వం ప్రణవ్ బాబుకే సొంతమని వేల్పుల ప్రశాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి సర్పంచ్ పర్లపెల్లి విజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, ముష్క సదయ్య, ఇటికల సదానందం, గండు మధుకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల గణేష్‌యాదవ్, బోలవేన రంజిత్ పలువురు పాల్గొన్నారు.

## అప్జల్ కు ప్రశంసా పత్రం అందజేత

**హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:**



హుజురాబాద్ పట్టణానికి చెందిన ఎండి. అప్జల్ ఖాన్ కు అటవీ శాఖ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రశంసా పత్రాన్ని అందించింది. హుజురాబాద్ ప్రాంతంలో ఎక్కడ పాములు, కొండచిలువలు కనపడ్డ దానిని పట్టుకొని జాగ్రత్తగా వాటిని సమీపంలోని అడవుల్లో వదిలి పెడుతూ పాముల రక్షకుడిగా అప్జల్ పేరుపొందాడు. జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అప్జల్ కు జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సత్య నారాయణ ప్రశంసా పత్రాన్ని అందించి ఆయన సేవలను అభినందించారు. కాగా అప్జల్ కు ప్రశంసాపత్రం రావడం పట్ల హుజురాబాద్ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హనుమాన్ దేవస్థానంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన వొడితల ప్రణవ్

**20లక్షల నిధులతో నూతన కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ**

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:**

దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పడమే కాదు దానికి అనుగుణంగా అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టేలా కృషి చేశామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి హనుమాన్ దేవాలయానికి ప్రత్యేక నిధుల(ఎస్డీఎఫ్) ద్వారా 20లక్షలు కేటాయించిన విషయం తెలిసిందే. శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమ్యూనిటీ హాల్ భవనానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆలయం అభివృద్ధికి నోచుకోలేదని, ఆలయ కమిటీ ఏర్పడిన వెంటనే ఇంచార్జి ప్రణవ్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని, దానికి ఇచ్చిన మాట ప్రకారం నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, నియోజకవర్గంలో ఉన్న అన్ని దేవాలయాలకు



నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, ఆలయ చైర్మెన్ శంకర్, కమిటీ సభ్యులు, ఈఓ సుధాకర్, పట్టణ, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా ఘనంగా జమ్మికుంట యూత్ కాంగ్రెస్ రక్తదాన మహాయజ్ఞం

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని, జమ్మికుంట పట్టణంలోనీ వినాయక గార్డెన్ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ చొరవతో, స్పందన బ్లడ్ బ్యాంకు వారి సౌజన్యంతో, రక్తదాన కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్న ఎంతో మంది బాధితులను మన వంతుగా కాపాడేందుకు జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఒక గొప్ప సామాజిక కార్యక్రమానికి నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు, ప్రసవ సమయాల్లో తల్లులకు, తలసేమియా, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న చిన్న పిల్లలకు మా వంతుగా రక్తం అందించడమే, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. "రక్తదానం అనేది ఒకరి ప్రాణాన్ని నిలబెట్టే అత్యున్నతమైన దానం అని, ఒకరు ఇచ్చే రక్తం మరొకరికి పునర్జన్మను ప్రసాదిస్తుంది. నేటి యువత కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి ఇలాంటి రక్తదాన కార్యక్రమాలు ఎక్కడ జరిగిన పాల్గొనాలిని అన్నారు. రక్తదానం చేయడం వల్ల శరీరానికి ఎలాంటి హాని జరగదని, పైగా కొత్త రక్తం ఉత్పత్తి అయి మరింత ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు సైతం స్పష్టం చేస్తున్నారనీ కాబట్టి, రక్తాన్ని విరాళంగా ఇచ్చి తోటి ప్రాణాలను కాపాడాలని" పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో రక్తం దానం చేసిన యువతీ యువకులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రణవ్ బాబు అభిమానులకు, స్వచ్ఛంద సేవకులకు ప్రతి ఒక్కరికీ యూత్ కాంగ్రెస్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతా ప్రశంసా పత్రం, పండ్ల రసాలు అల్పాహారం అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో



యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దొడ్డే శ్రీకాంత్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు పవన్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు, పట్టణ అన్ని గ్రామాలు సీనియర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.